నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com
అక్షరనిజం నగరనిజం
తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

| సంపుటి : 12 | సంచిక : 270 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 19 గురువారం,డిసెంబర్,2024 | పేజీలు : 4+ | ₹ 3 |
|---|---|---|---|---|---|---|

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad


## మునగనూరులోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో

## ముగిసిన నవగ్రహ, నంది దేవత ప్రతిష్ట మహోత్సవం





తుర్కయంజాల్/నగరనిజం: తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని 15 వార్డు మునగనూరులో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం ఆధ్వర్యంలో గత సోమవారం నుండి బుధవారం వరకు ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు.బుధవారం నాడు యాగశాల ప్రదక్షణ, మండప దేవత ప్రాతకాల పూజలు ,జపములు , హెూమములు,పుష్యమి నక్షత్ర మకర లగ్నం నందు నవగ్రహ, నందియాత్ర ప్రతిష్ట ముహూర్తం, కుంభ నివేదన, బలిహరణ ,నేత్రో నీలన పూర్ణాహుతి వృత్తిక సన్మానం ,హారతి మంత్రపుష్యములు, తీర్థప్రసాద వితరణ, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.. తెలంగాణ స్టేట్ రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ కొత్త కురుమ సత్తయ్య, కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, భీమిరెడ్డి,స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు, హాజరై ఈ మహోత్స కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ... మునగనూరు ప్రాంతంలో శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం ఈ ప్రాంత ప్రజలు ఈ ప్రతిష్ట కార్యక్రమంలో పాలు పంచుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని ,ఈ దేవాలయం చాలా పురాతనమైన దేవాలయం అని, ఈ ప్రాంతంలో నేను చిన్నప్పటినుండి చూస్తున్నాను...ఈ ప్రాంతంలో మల్లన్న జాతర అంటే చుట్టుపక్కల 10 గ్రామాల నుండి ఈ జాతరకు వచ్చి దేవాలయాన్ని భక్తులు సందర్శించి వెళ్లేవారు. ఈ దేవాలయం దినదిన అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని, అదేవిధంగా మునగనూరు గ్రామంలో 8 ఎకరాలు ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కేటాయించార ని ఈ ప్రాంతంలో అతిపెద్ద దేవాలయానికి కట్టడానికి ఈ ప్రాంతం ఎంచుకోవడం జరిగిందిని,ఈ దేవాలయం అభివృద్ధికి స్థానిక కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, దేవాలయ కమిటీ సభ్యులు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న నవగ్రహ మరియు అన్నదాతలు మేకం లక్ష్మయ్య ధనమ్మ దంపతులు, నంది విగ్రహ దాతలు వేముల దీప్తి భాస్కర్ రెడ్డి,తుర్కయంజాల్ మున్సిపాలిటీ 15వ వార్డ్ కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్ రెడ్డి దంపతులు,దేవాలయ కమిటీ సభ్యులు,ఆలయ పూజారులు, నక్క బాలరాజు గౌడ్, నక్క శ్రీనివాస్ గౌడ్ నక్క వీరేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, ఎలిమినేటి రంజిత్ రెడ్డి, గ్రామ పెద్దలు ,స్థానిక నాయకులు, గ్రామ ప్రజలు ,మహిళలు, యువకులు,యువతులు, పిల్లలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నవగ్రహాలు ప్రతిష్ట, అన్నదానం చేసిన మేకం ధనమ్మ లక్ష్మయ్య దంపతులు



తుర్కయంజాల్/నగరనిజం: తుర్కయంజాల్ మున్సిపాలిటీ లోని మునగనూరులో 15వ వార్డులోని మునగనూరులోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయంలో నవగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా అంగరంగ వైభవంగా మూడు రోజుల నుండి నిర్వహించారు. బుధవారం నాడు చివరి దినంగా మేకం ధనమ్మ లక్ష్మయ్య దంపతులు ఆధ్వర్యంలో నవగ్రహాల ప్రతిష్ట మరియు అన్నదానం సమర్పణ చేశారు. అనంతరం మేకం లక్ష్మయ్య మాట్లాడుతూ.... మల్లికార్జున స్వామి ఆశీస్సులు మా కుటుంబ సభ్యులపై ఉండాలని అదేవిధంగా ఈ దేవాలయం అభివృద్ధికి ఎంతో కృషి చేశానని, ఇంకా ఈ దేవాలయాన్ని అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని మేకం లక్ష్మయ్య అన్నారు.

## లష్కర్‌గూడ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభం



అబ్దుల్లాపూర్ మెట్/ఇబ్రహీంపట్నం 18 డిసెంబర్ ( నగరనిజం) : రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం అబ్దుల్లాపూర్ మెట్ మండలం లష్కర్ గూడ గ్రామపంచాయతీ లోని పరిధిలోని బుధవారం, గ్రామంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, మొబైల్ యాప్ ద్వారా ఆన్లైన్లో నమోదు చేసే విధానాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బి భవిత బిల్ కలెక్టర్ ఉప్పు అంగన్వాడి టీచర్ శిల్ప. గ్రామపంచాయతీ సిబ్బంది ఇరుగు సంపూర్ణ ఇరుగు సబిత కాలనీవాసులు ఇరుగు జగన్ ఇరుగు బిక్షపతి. పంది యాదయ్య. పంది జ్యోతి ఇరుగు కల్పన తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి ఉద్యాన్ ఉత్సవ్

**బొల్లారం ప్రెసిడెంట్ నిలయంలో నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్మ**



హైదరాబాద్, డిసెంబర్ 18 (నగరనిజం): వ్యవసాయ, ఉద్యాన, రైతుల సంక్షేమ శాఖ, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్ సంయుక్తాధ్వర్యంలో హైదరాబాద్ పరిధిలోని బొల్లారం రాష్ట్రపతి నిలయంలో ఈ నెల 29 నుంచి అట్టహాసంగా 15 రోజుల పాటు ఉద్యాన్ ఉత్సవ్ (ఫ్లవర్ అండ్ హార్టికల్చర్ ఫెస్టివల్) జరుగనున్నది. పర్యావరణ ఫరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలనే సదుద్దేశంతో నిర్వాహకులు వేడుకలు నిర్వహించనున్నారు.

## ఐఏఎస్ కన్నా వైద్య వృత్తి ఎంతో మిన్న

## - జయప్రకాష్ నారాయణ-






- **గుండెపోటు మరణాల నివారణకు డాక్టర్ హనుమంత రెడ్డి -మేతిని రెడ్డి దంపతులు చేస్తున్న కృషి పై జేపీ ప్రశంసలు**
- **శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో కేర్ ఆస్పత్రి తో పాటు జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో**
- **విద్యార్థులకు సీపీఆర్ పై డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులు అవగాహన సదస్సు**

**ముఖ్యఅతిథిగా హాజరైన జయప్రకాష్ నారాయణ**

రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):ఐఏఎస్ వృత్తి కన్నా ఆసుపత్రి వైద్యుడి వృత్తి ఎంతో మిన్న అని లోక్ సత్తా అధినేత, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. ర్యాంకుల ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఐఏఎస్ లను చేయాలని తపన పడుతున్నారు తప్ప వారికి నైపుణ్యంతో కూడిన విద్యను అందించాలని ఎవరూ కోరుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు గుండెపోటుతో యుక్త వయసులోనే యువత ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో గుండెపోటు మరణాలను తగ్గించడానికి కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి – మేతిని రెడ్డి దంపతులు చేస్తున్న కృషి పట్ల జయప్రకాశ్ నారాయణ ప్రశంసలు జల్లు కురిపించారు.బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో కేర్ ఆస్పత్రి కి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి –డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు కేర్ ఆస్పత్రి తో పాటుజన హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీపీఆర్,ఏఈడీ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జయప్రకాష్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన జేపీ.... ప్రస్తుత సమాజంలో ఆహారపు అలవాట్లు మారుతుండడం వల్ల చిన్న వయసులో యువత గుండెపోటుతో ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు ర్యాంకుల ప్రపంచంలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఐఏఎస్ లను చేయాలని ఉబలాటపడుతున్నారని, అయితే నైపుణ్యం లేని విద్య ఎందుకూ పనికిరాదన్నారు. నైపుణ్యానికి మించిన విద్య మరొకటి లేదని డాక్టర్ జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. అందువల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను వారి అభిరుచికి తగ్గ విద్యను నేర్పించాలని అప్పుడే వారు జీవితంలో నిలదొక్కుకోగలుగుతారని చెప్పారు. చిన్న వయసులో గుండెపోటుకు గురై యువత ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో గుండెపోటు మరణాల సంఖ్య తగ్గించడానికి గాను కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి , మేతిని రెడ్డి దంపతులు చేస్తున్న కృషి అమోఘమని జయప్రకాష్ నారాయణ ప్రశంసల జల్లు కురిపించారు. విద్యార్థులకు సీపీఆర్, ఏఈడి వాడకంపై అవగాహన కల్పించడానికి జనతా హృదయాలయ ఫౌండేషన్ సంస్థతో కలిసి డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులు కేర్ ఆస్పత్రి వైద్యుల బృందంతో అవగాహన సదస్సు నిర్వహించడం అభినందనీయమన్నారు. సదస్సు హాజరైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడానికి తమ వంతు కృషి చేయాలని జయప్రకాష్ నారాయణ పిలుపునిచ్చారు. సీపీఆర్, ఏఈడి వాడకం పై విద్యార్థుల్లో అవగాహన కల్పించడానికి డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులు కేర్ ఆస్పత్రి మరియు జనతా హృదయాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థుల అవగాహన సదస్సును జయప్రదం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరినీ జేపీ అభినందించారు.

- **శంషాబాద్ ప్రజలకు హనుమంత రెడ్డి దంపతులు ఒక కలికి తురాయి - జయప్రకాష్ నారాయణ**

గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడానికి నిర్విరామంగా కృషి చేస్తున్న డాక్టర్ హనుమంత రెడ్డి –డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు శంషాబాద్ ప్రజలకు ఒక కలికి తురాయి వంటి వారని డాక్టర్ జయప్రకాష్ నారాయణ అభిప్రాయపడ్డారు. సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని సమాజ సేవ కోసం కృషి చేస్తున్న డాక్టర్ హనుమంత రెడ్డి శంషాబాద్ ప్రాంత వాస్తవ్యుడు కావడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమని ఆయన కొనియాడారు.

- **రోడ్డు ప్రమాదాల నివారణను ఉద్యమంలా చేపట్టాలి - జేపీ పిలుపు**

ఔటర్ రింగ్ రోడ్డు అందుబాటులోకి వచ్చాక అడ్డు అదుపూ లేని వాహనాల స్పీడ్ కారణంగా దిన దినానికి రోడ్డు ప్రమాదాల సంఖ్య అధికమవుతోందని డాక్టర్ జయప్రకాష్ నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల్లో ఎందరో యువత తమ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని జేపీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు రోడ్డు ప్రమాదాల నివారణ ఒక ఉద్యమంలా చేపట్టాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

- **జేపీని ఘనంగా సన్మానించిన హనుమంత్ రెడ్డి దంపతులు**

ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ జయప్రకాష్ నారాయణ ను డాక్టర్ హనుమంత రెడ్డి మేతిని రెడ్డి దంపతులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం కేర్ ఆస్పత్రి వైద్య బృందంతో కలిసి జేపీ గ్రూప్ ఫోటో దిగారు.

- **హనుమంత రెడ్డి దంపతుల కృషి అభినందనీయం - డాక్టర్ ప్రేమ్ రాజ్**

గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడానికి కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి –మితిని రెడ్డి దంపతులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ప్రేమ్ రాజ్ పేర్కొన్నారు. హనుమంత్ రెడ్డి శంషాబాద్ మండలం లోని శంకరాపూర్ లో జన్మించి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రజల్లో చైతన్యం తేవడానికి డాక్టర్ హనుమత్ రెడ్డి దంపతులు చేస్తున్న కృషిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా సీపీఆర్, ఏఈడి వాడకంపై అవగాహన ఏర్పరచుకోవాలని డాక్టర్ ప్రేమ్ రాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షుడు చేవెళ్ల మహేందర్, సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ, స్థానిక కౌన్సిలర్లు పుష్పలత బుచ్చిరెడ్డి, మేకల వెంకటేష్ ముదిరాజ్, విశ్వహిందూ పరిషత్ నేత శ్రీకాంత్ రెడ్డి, బంజారా హిల్స్ యూనిట్ కేర్ ఆస్పత్రి జనరల్ మేనేజర్ జెపి ఖర్బంద, మెడికల్ సూపరింటెండెంట్ అజిత్ సింగ్, బిజు నాయర్, జోనల్ సిఓఓ నాగరాజుగౌడ్, క్రాంతి కుమార్ తదితర కేర్ ఆస్పత్రి వైద్యుల బృందం తో పాటు నర్సింగ్ స్టాఫ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.










# సీపీఆర్‌కు శంషాబాద్ కేర్ ఆఫ్ అడ్రస్ కావాలి -డాక్టర్ హనుమంత రెడ్డి

### లక్ష మందికి సీపీఆర్ పై అవగాహన కల్పించడమే లక్ష్యమని ప్రకటించిన హనుమంత రెడ్డి

### గుండెపోటు మరణాలను తగ్గించడమే లక్ష్యమన్న డాక్టర్ మేతిని రెడ్డి








రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా సీపీఆర్ కు శంషాబాద్ కేరాఫ్ అడ్రస్ కావాలన్నదే తమ జీవిత లక్ష్యమని కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ రెడ్డి స్పష్టం చేశారు. గుండెపోటు మరణాలను తగ్గించడానికి సీపీఆర్ తో పాటు ఏఈడి వాడకం పై కనీసం లక్ష మందికి అవగాహన కల్పించాలని ధ్యేయంగా పెట్టుకున్నట్లు ఆయన ప్రకటించారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో కేర్ ఆస్పత్రితో పాటు జనతా హృదయాలయ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలతో పాటు కళాశాలలకు చెందిన విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన సదస్సు నిర్వహించారు డాక్టర్ హనుమంత రెడ్డి, డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ హనుమంత రెడ్డి.... తాను ఎక్కడో సింగపూర్ లో గుండె జబ్బుల నివారణ కోసం శిక్షణ పొందినప్పటికీ అక్కడే స్థిరపడకుండా తనకు జన్మనిచ్చిన శంషాబాద్ గడ్డకుఎంతో కొంత సేవ చేయాలని కంకణం కట్టుకున్నట్లు చెప్పుకొచ్చారు. తమ తల్లిదండ్రుల ఆశీస్సులతో పాటు తన సతీమణి డాక్టర్ మేతిని రెడ్డి, కేర్ ఆస్పత్రి వైద్యుల బృందం సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు హనుమంత రెడ్డి వెల్లడించారు. శారీరక శ్రమ తగ్గుతుండడం, ఆహార అలవాట్లు మారుతుండడంతో చిన్నతనంలోనే యువత గుండెపోటుకు బలవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. గుండెపోటు వచ్చిన వ్యక్తిని సకాలంలో ఆసుపత్రికి చేర్చితే బతికించడం ఎంతో సులభమని ఆయన చెప్పారు. అయితే గుండెపోటు మరణాలను తగ్గించాలంటే సీపీఆర్, ఏఈడి వాడకంపై ప్రజలు అవగాహనము కలిగి ఉండడం ఎంతో ముఖ్యమన్నారు. ఈ నేపథ్యంలోనే గుండెపోటు మరణాలను తగ్గించడానికి శంషాబాద్ ప్రాంతంలో తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు డాక్టర్ హనుమంత రెడ్డి స్పష్టం చేశారు. దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే శంషాబాద్ సీపీఆర్ కు కేంద్ర బిందువు కావాలన్నదే తమ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తాము చేస్తున్న ఈ సామాజిక ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ హనుమంత రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే తాము విద్యార్థి దశ నుండే యువతకు సీపీఆర్, ఏఈడి నిర్వహణపై అవగాహన కల్పించడానికి తాము ముందుకు వచ్చినట్లు డాక్టర్ హనుమంత రెడ్డి వివరించారు. శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సీపీఆర్ అవగాహన సదస్సును విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

**• సీపీఆర్ సక్సెస్‌లో భాగస్వాములు కండి - డాక్టర్ మేతిని రెడ్డి**

గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడానికి తాము చేస్తున్న కృషిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ మేతిని రెడ్డి విజ్ఞప్తి చేశారు. గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడమే లక్ష్యంగా పెట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవడానికి తన భర్త డాక్టర్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని, సమాజంలో సీపీఆర్ పై అవగాహన కల్పించడానికి కృషి చేయాలని డాక్టర్ మేతిని రెడ్డి పిలుపునిచ్చారు. ప్రజల్లో సీపీఆర్ పై అవగాహన ఏర్పడితే గుండెపోటు మరణాలను తగ్గించడం ఎంతో సులభం అన్నారు.







# బీటీ రోడ్ల నిర్మాణం కొరకు పంచాయతీరాజ్ శాఖ మంత్రికి వినతి



నారాయణపేట,డిసెంబర్ 18,( నగర నిజం):నారాయణపేట జిల్లాలోని మక్తల్, మగనూర్, నర్వ, కృష్ణ, ఉట్కూర్, అమరచింత ఆత్మకూర్ మండలాల్లోని పలు గ్రామాలకు నూతనంగా బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు కోరిన ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరిమక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు మక్తల్, మాగనూరు ,కృష్ణ ,ఉట్కూర్, నర్వ, అమరచింత %ఁ%ఆత్మకూర్ మండలాల పరిధిలోని పలు గ్రామాలకు రోడ్డు వ్యవస్థ లేక గ్రామ ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు, గత ప్రభుత్వం దశాబ్ద కాలం పాటు గ్రామీణ రోడ్ల వ్యవస్థను పట్టించుకోకుండా గ్రామాలను నిర్వీర్యం చేయడం జరిగింది, ఇప్పటికీ రోడ్డు వ్యవస్థ లేక గ్రామంలోని ప్రజలు ఎన్నో ఇబ్బందులు గురవుతున్నారు, ఆయా మండలాల్లోని రోడ్లు లేని గ్రామాలకు రోడ్లను వేయించాలని ఆలోచనతో మక్తల్ ఎమ్మెల్యే గౌరవ శ్రీ డాక్టర్ వాకిటి శ్రీహరి గారు పంచాయతీ రాజ్ శాఖ మాత్యులు గౌరవ శ్రీ శ్రీమతి సీతక్క గారిని కలుసుకొని కొత్త బిటి రోడ్ల నిర్మాణం కొరకు దాదాపుగా47 కోట్లతో నిధులు కేటాయించాలని బుధవారము అసెంబ్లీ సమావేశాల సందర్భంగా పంచాయతీరాజ్ శాఖ మాత్యులు గౌరవ శ్రీ శ్రీమతి సీతక్క గారిని కోరడం జరిగింది, వెంటనే స్పందించిన మంత్రి గారు నిధులు మంజూరు చేస్తానని భరోసా ఇచ్చారు ఈ సందర్భంగా మంత్రి గారికి మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి గారు ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన లక్ష్మీ ఫౌండేషన్ చైర్మన్, 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్,18,(నగరనిజం): మున్సిపాలిటీ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 3వ వార్డు కు చెందిన నర్సిరాజు మరణించిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన లక్ష్మి ఫౌండేషన్ చైర్మన్,3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మృతుడు నర్సి రాజు చిన్న వయసులో చనిపోవడం చాలా బాధాకరంగా ఉందని తెలిపారు. వారి తల్లిదండ్రులకు కుమారుడు లేని లోటును తరచుగా తలుచుకొని బాధపడకుండా గుండెధైర్యం చేసుకొని ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 3వ వార్డ్ అధ్యక్షులు శ్రీరామ్ మల్లేశం, యూత్ అధ్యక్షులు కాటు కళ్యాణ్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డాకని బిక్షపతి, పెద్దోల పోచయ్య, సోమ్ రాజు, ఇది గాని కృష్ణ, నర్సి అశోక్, నర్సి మల్లేశం, నర్సి యాదగిరి, గజ్వేల్ సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## అనంతరావుపల్లిలో ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారుల ఇంటింటి సర్వే



గజ్వేల్ మండలం, డిసెంబర్, 18,(నగర నిజం): అనంతరావుపల్లి గ్రామంలో బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఇంటింటి సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా గజ్వేల్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బైరం రమేష్ మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వారికి ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఇంటింటి సర్వేకు వస్తున్న అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ గ్రామ కమిటీ సభ్యురాలు బైరం సంగీత, రామారావు, దామనమైన మల్లేశం , దావనమైన సంతోష,దారా మల్లేశం,మరియు కాంగ్రెస్ కార్యకర్తలు.గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# సీపీఆర్ సదస్సుకు హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి చేయూత

**• నిర్వాహకులకు అన్నదానం చేసిన హిందూ వికాస గణేశ ఉత్సవ సమితి నేతలు**

**• నేతలను ఘనంగా సన్మానించిన డాక్టర్ హనుమంత రెడ్డి మేతిని రెడ్డి దంపతులు**






రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద గుండెపోటు మరణాల నివారణ కోసం ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమత్ రెడ్డి దంపతులు చేపట్టిన సీపీఆర్ అవగాహన సదస్సుకు హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి నేతలు చేయూతన అందించారు. ఈ మేరకు అవగాహన సదస్సుకు హాజరైన కేర్ ఆస్పత్రి వైద్యుల బృందంతో పాటు పలువురికి ఆ సంస్థ నేతలు అన్నదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బుధవారం నాడు శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో కేర్ ఆస్పత్రికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి -మేతిని రెడ్డి దంపతులు కేర్ ఆస్పత్రి, జనతా హృదయాలయ ఫౌండేషన్ సౌజన్యంతో సీపీఆర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ నేతలు టి లవకుశ రెడ్డి, నరేష్ యాదవ్, సబ్బీ రాజు, శ్రీనివాస్ రెడ్డి, సుబ్బరాజు అవగాహన సదస్సు నిర్వహించిన కేర్ ఆస్పత్రి వైద్య బృందం, ఇతర సిబ్బందితో పాటు సదస్సుకు తరలివచ్చిన పలువురికి అన్నదానం నిర్వహించారు.

**• హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి నేతలను ఘనంగా సన్మానించిన డాక్టర్ హనుమంత్ రెడ్డి**

ఈ సందర్భంగా సీపీఆర్ అవగాహన సదస్సుకు తమ వంతుగా చేయూతనందిస్తూ అన్నదానం నిర్వహించిన హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి నేతలు రఘునాథరెడ్డి, లవకుశ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నరేష్ యాదవ్, సుబ్బరాజు అలియాస్ సుబ్బు తదితరులను ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి మేతిని రెడ్డి దంపతులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.సామాజిక దృక్పథంతో హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి నేతలు చేస్తున్న కృషిని వారు ఎంతగానో కొనియాడారు.

# గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాలు జడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి









నారాయణపేట, డిసెంబర్ 18 (నగర నిజం ): గ్రామీణ క్రీడాకారులు మట్టిలో మాణిక్యాల లాంటివారని జెడ్పీ సీఈవో భాగ్యలక్ష్మి అన్నారు. సీఎం కప్ లో భాగంగా స్థానిక మినీ స్టేడియం క్రీడా ప్రాంగణంలో మూడవరోజు కబడ్డీ టోర్నమెంట్ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ఎంత సానబడితే అంత మెరుస్తారని వారిని కొనియాడారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు ఆరోగ్యం పెంపొందించబడుతుందన్నారు. ప్రతి మనిషి ఆరోగ్యంగా ఉంటే ప్రతి పనిలో చురుకుగా పనిచేస్తారని అందుకుగాను ప్రతి ఒక్కరూ పని కల్పించుకొని క్రీడలకు సమయాన్ని కేటాయించాలన్నారు. క్రీడల వల్ల క్రమశిక్షణ అలబడుతుందని పేర్కొన్నారు. నిజమైన క్రీడాకారులు గెలుపోటములను సమాన స్థాయిలో స్వీకరిస్తారన్నారు. ప్రతి క్రీడాకారుడు స్నేహభావంతో మెలగాలని ఆమె హితవు పలికారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయికి వచ్చారని అలాగే జిల్లా స్థాయి నుండి ఉత్తమ ప్రతిభ కనబరిచి నారాయణపేట జిల్లాకు పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలన్నారు. అనంతరం వారు కబడ్డీ ఆడుతూ ఆటలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి వెంకటేష్ శెట్టి, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ గొడుగు నరసింహులు, జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, జెడ్పి కార్యాలయ సిబ్బంది జ్యోతి, రిటైర్డ్ పిఈటి గోపాలం, వ్యాయామదర్శకులు సాయినాథ్,బాలరాజ్,కతలప్ప,రామకృష్ణ రెడ్డి, శ్రీధర్ గౌడ్,వెంకటేష్, మౌలాలి, వేణుగోపాల్, భీమ్ రెడ్డి, పారిజాత, స్వప్న, రూప, శ్రీవాణి, పుష్పలత, కృష్ణవేణి, రాజేశ్వరి, రాజు,రాకేష్,రాజేష్, క్రీడాకారులు పాల్గొన్నారు.



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ 16వ వార్డులో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇంటింటి సర్వే కార్యక్రమం

**• మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 16వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మద్దికుంట స్వామి ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్, 18,(నగర నిజం): మున్సిపల్ పరిధిలోని ప్రజ్ఞాపూర్ 16 వార్డు లో బుధవారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా మున్సిపల్ 16వ వార్డు ఇందిరమ్మ కమిటీ సభ్యుడు మద్దికుంట స్వామి మాట్లాడుతూ ప్రజాపాలనలో ఇల్లు లేని నిరుపేదలు దరఖాస్తు చేసుకున్న వారికి ఖాళీ స్థలం ఉన్నవారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని ఇంటింటి సర్వేకు వస్తున్న అధికారులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మద్దికుంట శ్యామల, కదారి లక్ష్మి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# డాక్టర్ హనుమంత రెడ్డి శంషాబాద్ వాసి కావడం గర్వకారణం- ప్రైవేట్ స్కూల్స్ అధినేతలు

**•డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించిన వివిధ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ వెంకటరమణ,సంతోష్ కుమార్,చంద్రశేఖర్, శ్రీధర్ రెడ్డి**






రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):సామాజిక సేవే లక్ష్యంగా గుండెపోటు మరణాల సంఖ్యను రూపుమాపడానికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి శంషాబాద్ వాసి కావడం గర్వకారణంగా ఉందని పలువురు ప్రైవేట్ పాఠశాలల యజమానులు పేర్కొన్నారు. జన్మభూమి రుణం తీర్చుకోవాలనే తపనతో డాక్టర్ హనుమంత రెడ్డి- మేతిని రెడ్డి దంపతులు సామాజిక సేవ కోసం పరితపిస్తున్న తీరు అద్భుతమని శంషాబాద్ కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ అధినేత వెంకటరమణ,పెద్ద షాపూర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రైవేట్ స్కూల్ కరస్పాండెంట్ బి.సంతోష్ కుమార్ అభిప్రాయపడ్డారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో సీపీఆర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ నేపథ్యంలో కార్డియాలజిస్ట్ డాక్టర్ హనుమంత రెడ్డి –మేతిని రెడ్డి దంపతులను శంషాబాద్ కు చెందిన కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ అధినేత వెంకటరమణ, సర్దార్ వల్లభాయ్ పటేల్ స్కూల్ (పెద్ద షాపూర్) కరస్పాండెంట్ బి సంతోష్ కుమార్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ రెడ్డి, త్రినిథి స్కూల్ కరెస్పాండెంట్ చంద్రశేఖర్ గౌడ్ డాక్టర్ హనుమంత రెడ్డి డాక్టర్ మేతిని రెడ్డి దంపతులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శంషాబాద్ మండలంలోని శంకరాపూర్ గ్రామానికి చెందిన హనుమంత రెడ్డి ఎక్కడో సింగపూర్ లో గుండె జబ్బుల పై ప్రత్యేక శిక్షణ తీసుకొని అక్కడే స్థిరపడకుండా జన్మభూమికి సేవ చేయడం అభినందనీయమన్నారు. వైద్యం కార్పొరేట్ రూపును సంతరించుకున్న ఈ రోజుల్లో డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులు కేవలం సామాజిక సేవే లక్ష్యంగా పెట్టుకొని గుండె జబ్బుల నివారణ కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి ఎనలేని కృషి చేస్తున్నారని కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్ అధినేత వెంకటరమణ తో పాటు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్కూల్ కరస్పాండెంట్ బి సంతోష్ కుమార్ ప్రశంసించారు. ఈ రోజుల్లో మనిషి లైఫ్ స్టైల్ చేంజ్ కావడంతో ఆహారపు అలవాట్లు పూర్తిగా మారిపోయాయని, తద్వారా వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటు బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సమాజంలో గుండెపోటు మరణాల సంఖ్యను తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకొని డాక్టర్ హనుమంత రెడ్డి డాక్టర్ మేతిని రెడ్డి దంపతులు శంషాబాద్ లో తరచూ ప్రజల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తుండడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరూ హనుమంత రెడ్డి దంపతులను ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని వెంకటరమణ, సంతోష్ కుమార్ పిలుపునిచ్చారు.

**•జేపీ ని ఘనంగా సన్మానించిన విద్యాసంస్థల నేతలు**

మరోవైపు లోక్ సత్తా అధినేత, మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాష్ నారాయణ ను సైతం ఈ సందర్భంగా వెంకటరమణ, బి సంతోష్ కుమార్, శ్రీధర్ రెడ్డి, చంద్రశేఖర్ గౌడ్ ఘనంగా సన్మానించారు.




# ప్రజా పాలన వరోత్సవాల భాగంలో టిఆర్జిపిఏ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

**•జిల్లా కమిటీ అధ్యక్షులు జాలిగామ నర్సింగరావు ఆధ్వర్యంలో**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్,18,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో ని విలేకరుల సమావేశంలో సిద్దిపేట జిల్లా కమిటీ అధ్యక్షులు జాలిగామ నర్సింగరావు మాట్లాడుతూ ప్రజాపాలన వారోత్సవాల భాగం లో టి ఆర్ జి పి ఏ సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలో ఉన్న 16 గురుకుల హాస్టల్ లో సమస్యల గురించి చర్చించుకోవడం జరిగింది. త్వరలో ప్రతి గురుకుల హాస్టల్ ని తనిఖీ చేయాలని నిర్ణయించుకోవడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎల్లేశ్వరం రవీందర్, జనరల్ సెక్రెటరీ బత్తుల దయాకర్, సోషల్ మీడియా కార్యదర్శి చిట్యాల ఎల్లం, కార్యవర్గ సభ్యులు సిహెచ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డాక్రా మహిళా సంఘాలకు ప్రభుత్వం చీరలు

**•డాక్రా మహిళా సంఘాల సభ్యులకు కాంగ్రెస్ ప్రభుత్వం చీరలను పంపిన చేసినటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం**

**•మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 3వ వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.**



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్, 18,(నగర నిజం):గజ్వేల్ పట్టణంలో మున్సిపల్ ప్రజ్ఞాపూర్ 3వ వార్డు కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడుతూ బతుకమ్మ చీరలకు బదులుగా స్వ శక్తి సంఘాల్లోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం చీరలను అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలో సుమారు 610 మహిళా సంఘాలు ఉన్నాయని ప్రతి సంఘంలో ఉన్న సభ్యురాలికి ప్రభుత్వం చీరలను అందించడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 కి గ్యాస్ సిలిండర్, మహిళా శ్రీనిధి పథకం ద్వారా ప్రతి డ్వాక్రా సంఘానికి 10 లక్షల రుణ సౌకర్యాలు అందిస్తున్నామన్నారు . అంతేకాకుండా ఇందిరమ్మ పథకం ద్వారా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనపై ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వం పై దుష్ప్రచారం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఊడేం సారిక శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు.

# కొండాపూర్,కోటకొండలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రారంభం



నారాయణపేట,డిసెంబర్ 18, ( నగరనిజం):నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో. ధన్వాడ మండల పరిధిలోని కొండాపూర్ గ్రామంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ సర్వేను ఈరోజు కోటకొండ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన రావు. గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇంటింటి సర్వేను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎడ్ల రాజు ప్రభంజన్ రావు. మాట్లాడుతూ. ఎన్నికల సమయంలో ప్రతి పేద ప్రజల పక్కా ఇల్లు నిర్మిస్తామని ఇచ్చిన హామీని ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు అమలు చేస్తున్నారని. అన్నారు. కాబట్టి ప్రతి పేద ప్రజలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుంది అన్నారు. అలాగే మన కోటకొండ గ్రామంలో కూడా కచ్చితంగా ప్రతి నిరుపేద ఇల్లు పేదలకు ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిల్ కలెక్టర్ నరసింహ. గ్రామ నాయకులు బాలప్ప మన్యం. పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు హెూం మంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

**•దేశంలోని బహుజన కులాల ప్రజలకు అంబేద్కర్ దేవుడే!**

**•రాజ్యాంగ బిక్షతో హెూమ్ మంత్రి అయినా విషయం అమిత్ షా కు తెలియదా?**

**•పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్ ను అవమానించిన అమిత్ షా!**

**•రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకం!**

**•బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్**



నారాయణపేట,డిసెంబర్ 18, (నగర నిజం):పార్లమెంటు సాక్షిగా దేశ రాజ్యాంగ రక్షకుడు ప్రపంచ మేధావి అంబేద్కర్ గారిని అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు బొదిగెలి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.బుధవారం మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగానికి బీజేపీ వ్యతిరేకమని మరో సారి నిరూపితమయిందన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ భిక్షతోనే కేంద్ర మంత్రి పదవి అనుభవిస్తున్న విషయం అమిత్ షా కు తెలియధా అంటూ ఫైర్ అయ్యారు?దేశ ప్రజలకి అసలైన దేవుడు అంబేద్కర్ అని అలాంటి ప్రపంచ మేధావిని అవమానించడం బీజేపీ కుల,సంకుచిత రాజకీయాలకు నిదర్శనమన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లేకుంటే బీజేపీ ఈ రోజు దేశాన్ని పరిపాలించేదా? అని ప్రశ్నించారు.తక్షణమే దేశ ప్రజలకు బీజేపీ హెూం మంత్రి అమిత్ షా బేషరతుగా క్షమాపణ చెప్పాలన్నారు.

# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్.సంతోష్ ఎన్నిక



నారాయణపేట,డిసెంబర్ 18, (నగర నిజం ):భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నారాయణపేట జిల్లా విస్తృత స్థాయి సమావేశం మంగళవారం మరికల్ మండల కేంద్రంలో జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.బాల నరసింహ సమక్షంలో మద్దూరు మండల పరిధిలోని పెదిరిపాడు గ్రామానికి చెందిన కళాకారుడు ఎస్.సంతోష్ ను సిపిఐ నారాయణ పేట జిల్లా సహాయ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంతోష్ పెదిరిపాడు గ్రామంలో దళిత సామాజిక పేద కుటుంబంలో జన్మించి విద్యార్థి దశనుండే అభ్యుదయ భావాలు కమ్యూనిజం సిద్ధాంతం అలవర్చుకొని విద్యా రంగ సంస్థలపై ఉద్యమిస్తూ పార్టీలో వివిధ హెూదాల్లో అంచలంచెలుగా ఎదిగారు. చిన్నతనము నుండే ఆటపాటలపై ప్రత్యేక దృష్టి పెడుతూ కళాకారుడిగా గుర్తింపు తెచ్చుకోవడమే కాకుండా తనదైన శైలిలో ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై సామాజిక అంశాలపై పాటలు పాడుతూ ప్రజల మన్ననలు పొందుతూ తెలంగాణ ప్రజానాట్యమండలి ఉమ్మడి జిల్లా నేతగా రాష్ట్ర కమిటీ సభ్యునిగా అనేక ప్రాంతాలు తిరుగుతూ కళ ప్రదర్శనలు ఇచ్చారు. ఎస్.సంతోష్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కావడం పట్ల సిపిఐ నాయకులు డి.చెన్నయ్య, ఎస్.వెంకటేష్,హనుమంతు, కనకప్ప, అంజి, రాములు వామపక్ష పార్టీల నాయకులు సామాజిక ఉద్యమ సంఘాల నేతలు తదితరులు అభినందనలు తెలిపారు.

# క్రీడలకు పుట్టినిల్లు ధన్వాడ





ధన్వాడ మండల కేంద్రంలో సీఎం కప్ 20 24 జిల్లాస్థాయి పోటీలను జిల్లా క్రీడా యువజన శాఖ అధికారి శెట్టి వెంకటేష్ ప్రారంభించాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు పుట్టినిల్లు ధన్వాడ అని గ్రామం నుండి వివిధ క్రీడాంశాలలో ఎంతోమంది క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించారని కొనియాడారు ముఖ్యంగా నెట్ బాల్ కుస్తీ క్రీడలో ప్రావీణ్యం ఉందని ఆయన అన్నారు ఈరోజు జరిగిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో 1)నెట్ బాల్ 2)బాస్కెట్బాల్ 3)ఫుట్బాల్4) కుస్తీ 4)చెస్ పోటీలలో జిల్లాకు సంబంధించిన 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు నిర్వాహకులు డా. రామ్మోహన్ గౌడ్ తెలిపారు ఈ క్రీడల్లో నిష్ణాతులైన క్రీడాకారులు ఎంపిక చేసి త్వరలో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో నారాయణపేట్ జిల్లా తరపున పాల్గొంటారని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి అతిథులుగా ఎంఈఓ గాయత్రి గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ అబ్దుల్ ముజీబ్ అథ్లెటిక్స్ కార్యదర్శి రమణ రెజ్లింగ్ కార్యదర్శి రవి హెడ్మాస్టర్ నరసింహ చారి మండల అధ్యక్షుడు సెక్రెటరీ నరసింహారెడ్డి పి ఈ టి లు పి డి లు పాల్గొన్నారు.

# గృహప్రవేశంలో మాజీ మంత్రి





మహేశ్వరం డిసెంబర్ 18 (నగరనిజం) :నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల పరిధిలోని దుబ్బచర్ల గ్రామంలో మాజీ ఎంపిటిసి ఆన్ రెడ్డి సువర్ణ రామిరెడ్డి నూతనంగా నిర్మించిన ఇంటి గృహప్రవేశానికి ఆమె హాజరయ్యారు, అనంతరం సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే దుబ్బచర్ల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న రామాలయ పనులను ఆమె పరిశీలించారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రతి నిరుపేదతల్లికి ఇల్లివాళ్ళన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**•కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న నర్సింహ్మా**



పూడూరు డిసెంబర్ 18 (నగరనిజం) :ప్రతి నిరుపేద తల్లికి ఇల్లివాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని భాకపురం గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న నర్సింహ్మా పేర్కొన్నారు, బుధవారం పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పూడూరు మండల పరిధిలోని భాకపురం గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల సర్వే ద్వారా ఇల్లు లేని ప్రతి తల్లి వివరాలను పూర్తిగా సేకరించి ఇందిరమ్మ యాప్ లో అప్లోడ్ చేస్తున్నామని ఆయన తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం తోనే నిరుపేదలకు సమన్యాయం చేకూరుతుందని ఆయన తెలిపారు, ఈ కార్యక్రమంలో సెక్రటరీ అనిల్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురువ లావణ్య, బి లక్ష్మి, జి సత్యం, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం





గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,18,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం కౌన్సిలర్ బాలేష్ గురుస్వామి, సీనియర్ నాయకుడు మచ్చ శ్రీనివాస్ గురు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు మహా అన్న ప్రసాదం అందజేశారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్డిసి మాజీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్ సి రాజమౌళి గుప్తా, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షుడు ఎర్రం శ్రీనివాస్ గురు స్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కరుణాకటాక్షాలతో అందరూ బాగుండాలని, అయ్యప్ప మాల ధారణ వల్ల సర్వపాపాలు తొలగిపోయి అష్టైశ్వర్యాలు చేకూరుతాయని ప్రజల విశ్వాసం అని, దైవ నామస్మరణతోనే మానవ జీవితానికి ముక్తి కలుగుతుందని ప్రతి ఒక్కరు దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, అయ్యప్ప దేవాలయం కమిటీ సభ్యులు, తాజా మాజీ జెడ్పిటిసి పంగ మల్లేశం, వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ స్వామి,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా నిర్మించనున్న వాటర్ పైపులైను పరిశీలించిన కార్పొరేటర్ విజయ్ శేఖర్ గౌడ్.





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18, (నగర నిజం): రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సౌభాగ్యనగర్ లో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను, ఇంద్ర గాంధీ నగర్ లో వాటర్ పైప్ లైన్ పనులను మరియు గిరినగర్ లో ధ్వంసం ఐన రోడ్డులను జిహెచ్ఎంసి మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ అధికారులతో కలిసి పరిశీలించిన రంగారెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ . స్థానిక సంక్షేమ సంఘాల సభ్యులు,సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత వ్యాపారంలో రాణించాలి

## మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్, డిసెంబర్ ,18,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన చాయ్ బంక్ హోటల్ వద్ద ఇటీవల నూతనంగా ప్రారంభించిన శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ ను బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడి పల్లి భాస్కర్ సందర్శించి వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ యజమాని బత్తిని నరేష్ కుటుంబ సభ్యులను అభినందించారు, అనంతరం గాడిపల్లి భాస్కర్ మాట్లాడుతూ యువత వ్యాపారంలో రాణించి స్వశక్తితో ముందుకు వెళ్లాలని నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ వినియోగదారుల మన్నన పొందే విధంగా స్వచ్ఛమైన వస్తువులతో, రుచికరమైన టిఫిన్స్ సరసమైన ధరలకు అందజేసి, మంచి గుర్తింపు పొందాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, నాయకులు వెంకటేశ్వర్లు, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన - ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ వంటేరు యాదవ రెడ్డి



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ , డిసెంబర్,18,(నగర నిజం): గజ్వేల్ పట్టణంలో బుధవారం నాడు ముఖ్యమంత్రి సహాయనిది లబ్ధిదారులకు చెక్కులను అందజేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఖర్చుతో కూడుకున్న వైద్యం కి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలిచే గొప్ప కార్యక్రమం ఈ ముఖ్యమంత్రి సహాయ నిధి అని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థికంగా ఆదుకున్న ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు మాజీ కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, మాజీ ఏఎంసి డైరెక్టర్ శ్రీలా సాగర్ ప్రవీణ్, జిన్నా కృష్ణ ,దంతూరి నర్సింలు ,బీ ఆర్ ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ కౌకుంట్ల మండల అధ్యక్షుడిగా కేబీఆర్ గౌడ్ ఎన్నిక

- అభినందనలు తెల్పిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి
- ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేస్తా-కేబిఆర్ గౌడ్



డిసెంబర్ 18,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కౌకుంట్ల మండలానికి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కేబీఆర్ గౌడ్ ఏకగ్రీవంగా ఎంపికయ్యారని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిష్టన్న,శివరాజు ప్రతిపాదించగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ధ్రువీకరించడం జరిగింది.ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ నూతన మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నికైన కేబీఆర్ గౌడ్ కు అభినందనలు తెలిపారు. అదే విధంగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ,పార్టీని బలోపేతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కౌకుంట్ల మండలం బిఆర్ఎస్ చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల పక్షాన పోరాడేది సిఐటియు మాత్రమే.

## సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలకని లక్ష్మణ్.



కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18, (నగర నిజం): పనిచేస్తుండగా నాలుగవ అంతస్తు నుండి కిందపడి తీవ్ర గాయాల పాలైన సెంట్రింగ్ కార్మికుడి కుటుంబానికి 5 లక్షల నష్టపరిహారం సిఐటియు ఆధ్వర్యంలో అందజేశారు.గాజుల రామారం డివిజన్ శ్రీరామ్ నగర్ కు చెందిన గైక్వాడ్ బాలాజీ భవన నిర్మాణ సెంట్రింగ్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో భాగంగా నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో శ్రీనివాసనగర్ కాలనీలో నాలుగవ అంతస్తులో సెంట్రింగ్ చెక్క కొడుతూ ప్రమాదవశాత్తు కిందపడి రెండు కాళ్లు వెన్నుపూస విరగడం జరిగింది ఇంటి యజమాని వెంకటరెడ్డి నిజాంపేట్ లో ఒక ప్రైవేటు హాస్పటల్లో చేర్చి వైద్యం ఖర్చులు చెల్లించి హాస్పటల్ నుండి వెళ్లిపోవడం జరిగింది హాస్పిటల్ యాజమాన్యం రోగిని వెంటనే తీసుకెళ్లాలని ఒత్తిడి తేగా దిక్కుతోచని సెంట్రింగ్ కార్మికుడి కుటుంబ సభ్యులు సిఐటియు కుత్బుల్లాపూర్ మండల నాయకులని కలసి తమకు జరిగిన అన్యాయాన్ని తెలియడం జరిగింది ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో కలిసి సిఐటియు నాయకులు హాస్పటల్ కు చేరుకొని ఇంటి యజమానితో చర్చించి ఐదు లక్షల రూపాయలు కుటుంబ సభ్యులకు హాస్పిటల్లో వైద్య ఖర్చులకి మూడు లక్షల రూపాయలు ఇప్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో.సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి కార్మిక చట్టాలు లేకపోవడం వల్ల ఇంటి యజమానుల బిల్డర్ల దయాదాక్షిణ్యాలపై ఆధారపడ వలసి వస్తుందని దాదాపు మన రాష్ట్రంలో 50 లక్షల మంది అసంఘటిత రంగంలో మేస్త్రీలు పారకాళ్లు, సెంట్రింగ్ ఎలక్ట్రిషన్లు, ప్లంబర్లు కార్పెంటర్లుగా పనిచేస్తున్న కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సామాజిక భద్రత కల్పించి ప్రభుత్వమే ఉచితంగా వైద్యం అందించాలని తీవ్ర గాయాలతో మంచానికే పరిమితమైన కార్మికుల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో. సిఐటియు మండల నాయకులు పసుల అంజయ్య జిల్లా నాయకులు ఐలాపురం, రాజశేఖర్ శంకర్, చంద్రశేఖర్ మధు తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకుడు రామాచార్యులు ఆకస్మిక మరణం బాధాకరం.

## ఐ ఎన్ టి యు సి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్.



కుతుబుల్లాపూర్ ,డిసెంబర్ 18, (నగర నిజం): జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ప్రధాన అర్చకుడు రామాచార్యులు అకస్మాక మరణం చాలా బాధాకరమని ఐఎన్టీయూసీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడా ఐలయ్య గౌడ్ అన్నారు అనంతరం పార్థివ దేహం పై పూలమాలలు వేసిప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు . జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయము ప్రధాన అర్చకుడు శ్రీ రామా చార్యులు సుదీర్ఘంగా పూజారిగా పని చేశారని భక్తులతో మమేకమై పూజలు నిర్వహించే వారినివారి ఆశిర్వాచనాల కోసం ప్రజలు ఎదురు చూసేవారని దేవాలయ అభివృద్ధిలో కూడా మంచి సలహాలు ఇచ్చేవాడని అన్నారు మరి అకాల మరణం తీరని లోటని కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని కాంగ్రెస్ నాయకులు ఐ ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ అన్నారు ఈ సంతాప కార్యక్రమంలో శ్రద్ధాంజలి కార్యక్రమంలో. కాంగ్రెస్ నాయకులు జనార్ధన్ నరేందర్ రెడ్డి రవీందర్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు



మొయినాబాద్,18(నగర నిజం): క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలని నేపాల్ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ గవర్నర్ త్రిజా ధకల్ అన్నారు. మండల పరిధిలోని చిలుకూరు రెవెన్యూలో ఉన్న కేజీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ క్యాన్సర్ మనిషిలోని అవయవాల్లో అదనంగా పుట్టుకొస్తుందన్నారు. ఎప్పటి కప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ను మొదటి దశలోనే గుర్తించవచ్చన్నారు. క్యాన్సర్ను మొదటి దశలో గుర్తిస్తే నివారించడం సులభమవుతుందన్నారు. ఈ విషయాన్ని విద్యార్థులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో ముంబాయి లయన్స్ క్లబ్ మెంబర్ ఉదయశ్రీ, అరిస్టాటిల్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్రెడ్డి, కేజీరెడ్డి కళాశాల ప్రిన్సిపల్ సాయి సత్యనారాయణరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కంటెస్టెంట్ కార్పోరేటర్ రాధిక సదానందం ఆధ్వర్యంలో బీజేపీ బూత్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.





కుత్బుల్లాపూర్, డిసెంబర్ 18, (నగర నిజం: చింతల్ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ రాధిక సదానంద్ ఆద్వర్యం లో బుధవారం భారతీయ జనతా పార్టీ చింతల్ డివిజన్ బూత్ అధ్యక్షులను జనరల్ సెక్రెటరీ మైపాల్ రెడ్డి ఎలక్షన్ అధికారి పర్యవేక్షణలో నియమించారు బూత్ నెం: 431 సారా నరసింహా గౌడ్ .బూత్ నెం: 432, కవిత .బూత్ నెం: 433 శంకర్ ,బూత్ నెం:.426 పుండరిక .422 శ్రీశైలం 429 అవినాష్. 421వినయ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో. రామ్ సాయి యాదవ్ .విజయ్ శేఖర్. దనసురి గణేష్. రాజకుమార్ . శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చేగురు గ్రామంలో వార్డులలో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో ఇంటింటి సర్వే చేసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆవుల శివశంకర్,



షాద్ నగర్ డిసెంబర్ 18 నగర నిజంనందిగామ మండల పరిధిలోని చేగూరు గ్రామంలో ఇంద్రమ్మ కమిటీ సభ్యులతో కలిసి సర్వే జరుగుతున్న తీరును పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రమ్మ కమిటీ మెంబర్ ఆవుల శివశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటలతో కాదు చేతలలో చూపించే ప్రభుత్వమని ఎన్నికలలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలలో ఉచిత బస్సు సౌకర్యం మహిళలకు, గృహాలకు ఉచిత విద్యుత్, రైతులకు రుణమాఫీ, ఇంద్రమ్మ గృహ నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయల రుణాలు ఇవ్వటానికి క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించడం జరుగుతుందని గతంలో కేవలం మాటలకే పరిమితమయ్యాయని టిఆర్ఎస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అతి త్వరలోనే మొత్తం ఆరు గ్యారెంటీ పదకాలను ఇచ్చేలాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అతి త్వరలోనే నెరవేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ వీనా, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు ఎండి కాలేజ్, మంగలి మంజుల, సురేఖ, మరియు కె శంకర్, యం బాలరాజు, డి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రేగడిమైలారం వాసి.. ప్రవీణ్ కుమార్‌ను అభినందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిది డిసెంబర్ 18:తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల సీఎం క్యాంపు కార్యాలయంలో తైక్వాండో 6వ డాన్ మాస్టర్ ఎ. ప్రవీణ్ కుమార్‌ను అభినందించారు. మాస్టర్ ప్రవీణ్ కుమార్ సాధించిన విజయాలను గుర్తించి, జనవరి 2025లో కొరియాలో జరగనున్న 7వ డాన్ తైక్వాండో పరీక్షకు హాజరవుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో తైక్వాండో క్రీడ అభివృద్ధికి సహకరిస్తానని మాస్టర్ ప్రవీణ్ కుమార్‌కు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. అదేవిదంగా.. తెలంగాణ ఒలింపిక్ ఎగ్జిక్యూటివ్ మెంబర్గా, తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శిగా మాస్టర్ ప్రవీణ్ కుమార్ నూతన బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో తైక్వాండో కార్యకలాపాలు, పరిణామాలపై ముఖ్యమంత్రి చురుకైన పాత్ర , అభిరుచి పట్ల మాస్టర్ ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

# వైద్య వృత్తికి వన్నె తెస్తున్న డాక్టర్ హనుమంత్ రెడ్డి దంపతులు- బుల్లితెర నటుడు నామా శివకుమార్ గుప్తా

- డాక్టర్ హనుమంత రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించిన నామా శివకుమార్ తోపాటు పలువురు శంషాబాద్ నేతలు
- హనుమంత్ రెడ్డి తల్లిదండ్రులను సన్మానించిన మిత్రులు






రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం లోని శంకరాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ కార్డియాలజిస్ట్ మల్ రెడ్డి హనుమంత రెడ్డి– మేతిని రెడ్డి దంపతులు వైద్య వృత్తి కే వన్నెతెస్తున్నారని ప్రముఖ బుల్లితెర నటుడు, సినీ నటుడు నామా శివకుమార్ గుప్తా ప్రశంసించారు. హనుమంత్ రెడ్డి దంపతులు ధనార్జన ధ్యేయంగా పెట్టుకోకుండా సామాజిక సేవా లక్ష్యంతో గుండెపోటు మరణాల సంఖ్య తగ్గించడానికి కృషి చేస్తుండడం అభినందనీయమన్నారు. బుధవారం నాడు రంగారెడ్డి జిల్లా లోని శంషాబాద్ ఎంఎంఆర్ గార్డెన్ లో నిర్వహించిన సీపీఆర్ అవగాహన సదస్సులో బుల్లితెర నటుడు నామా శివకుమార్ గుప్తా తో పాటు పలువురు శంషాబాద్ నేతల పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీఆర్ పై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించిన కార్డియాలజిస్ట్ మల్ రెడ్డి హనుమంత్ రెడ్డి తో పాటు ఆయన సతీమణి మేతిని రెడ్డి,తల్లిదండ్రులు కృష్ణారెడ్డి దంపతులను నామా శివకుమార్ గుప్త తో పాటు స్థానిక నేతలు బిక్షపతి, పట్వారి చెన్నయ్య, రమణ, మాజీ సర్పంచ్ సీహెచ్ జగన్ గౌడ్, కౌన్సిలర్ పుష్పలత బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,బీఆర్ఎస్ నేత కే.శంకర్ రెడ్డి,బీజేపీ నేత కొలన్ జగ్జీవన్ రెడ్డి,హిందూ వికాస గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సమితి నేతలు కి లవకుశ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నరేష్ యాదవ్, సుబ్బరాజు, సబ్జీ రాజు తదితర నేతలు డాక్టర్ హనుమంత రెడ్డి –డాక్టర్ మేతిని రెడ్డి దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన బుల్లితెర నటుడు నామా శివకుమార్ గుప్తా.... డాక్టర్ హనుమంత రెడ్డి మేతినిరెడ్డి సేవలను కొనియాడారు.సాధారణంగా వైద్యులు వ్యాపార దృక్పథంతో సేవలందిస్తారని అయితే శంషాబాద్ వాసి అయిన డాక్టర్ హనుమంత రెడ్డి తన సతీమణి మేతిని రెడ్డి సహకారంతో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. గుండెపోటు జబ్బులతో జనం పిట్టల్లా రాలిపోతున్న తరుణంలో మానవతా దృక్పథంతో డాక్టర్ హనుమంతరెడ్డి దంపతులు గుండెపోటు జబ్బుల నివారణ కోసం ప్రజల్లో చైతన్యం నింపడానికి కృషి చేస్తుండడం అభినందనీయమని శివకుమార్ గుప్తా పేర్కొన్నారు.సీపీఆర్, ఏఈడి వాడకంపై ప్రజల్లో చైతన్యం నింపుతూ హనుమంత్ రెడ్డి దంపతులు వైద్యవృత్తికే వన్నె తెస్తున్నారని ఆయన ప్రశంసలతో ముంచెత్తాడు.

# "చలో రాజ్ భవన్"కు తరలివెళ్లిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు

- తుంగతుర్తి రవి ఆధ్వర్యంలోర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు



మేడిపల్లి,డిసెంబర్18(నగరనిజం):చలో రాజ్ భవన్ కు భారీగా తరలి వెళ్లిన పీర్జాదిగూడ కాంగ్రెస్ నాయకులు. అమెరికాలో గౌతమ్ఆధానిపై ఆర్థికఅవకతవకలు,నేరారోపణలు,అవినీతి, మోసం,మనిలాండరింగ్,మార్కెట్ మ్యానిపులేషన్ లాంటి ఆరోపణలువచ్చినసందర్భంగా మణిపూర్ లోజరిగినఅల్లర్లు,విధ్వంశాలపై మోడీ సర్కార్ స్పందించకపోవడంతో మోడీ వైఖరిని ఖండిస్తూ ఏఐసిసి పిలుపుమేరకు టీపీసీసీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఛలో రాజ్ భవన్'కార్యక్రమం విజయవంతమైంది.ఈ మేరకు బుధవారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో నిర్వహించిన నిరసన ర్యాలీ నెక్లెస్ రోడ్‌లోని ఇందిరా గాంధీ విగ్రహంనుంచి రాజ్ భవన్ వరకు భారీగా ర్యాలీ సాగింది.ఈ నిరసన కు మద్దతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులుపాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్,టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడమున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులుతుంగతుర్తి రవి అధ్యక్షతన పీర్జాదిగూడ నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో "చలో రాజ్ భవన్" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పీర్జాదిగూడ మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రు నాయక్,ఉపాధ్యక్షులు మహ్మద్ మజార్,వెంకటేష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయిరాం గౌడ్, సీనియర్ నాయకులు ,మహేష్,శ్యామ్, సాయి రెడ్డి, పఠాన్, మహేశ్వరప్ప, శారదా గౌడ్ తదితరులుపాల్గొన్నారు.

# లగచర్ల ఘటనలో బీఆర్ఎస్ పోరాటం ఫలించింది- బీఆర్ఎస్ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్

- పట్నం నరేందర్ రెడ్డి తోపాటు లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు పట్ల శ్రీనివాస్ హర్షం
- రైతులకు అండగా నిలిచిన కేటీఆర్ కు శ్రీనివాస్ ధన్యవాదాలు






రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు లగచర్ల ఘటనలో అరెస్ట్ అయిన రైతులకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ పోరాటం ఫలించిందని ఆ పార్టీ రాష్ట్ర నేత మంచర్ల శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు లగచర్ల రైతుల ఉద్యమానికి మద్దతు ఇచ్చి వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కు శ్రీనివాస్ కృతజ్ఞతలు చెప్పారు. కొడంగల్ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు అరెస్టు అయిన రైతులందరికీ నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేయడం పట్ల శ్రీనివాస్ బుధవారం నాడు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు, తమ అనుయాయులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లగచర్ల రైతుల వ్యవసాయ భూములను కట్టబెట్టాలని చూశారని, అయితే భూములు ఇవ్వడానికి రైతులు నిరాకరించడంతో ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు నమోదు చేసిందని శ్రీనివాస్ విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను, వ్యతిరేక విధానాల పై బీఆర్ఎస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తున్న నేపథ్యంలోనే లగచర్ల రైతులపై ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయించిందని ఆయన విమర్శించారు. రైతులతో పాటు కొడంగల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ని సైతం ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసి తప్పుడు కేసులు బనాయించి జైలుకు పంపించిందని మంచర్ల శ్రీనివాస్ ఆరోపించారు. అయితే నాంపల్లి కోర్టు ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి తో పాటు లగచర్ల రైతులకు బెయిల్ మంజూరు చేయడంతో చివరికి న్యాయం గెలిచిందని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల పోరాటానికి అండగా నిలిచిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి బెయిల్ మంజూరు కావడానికి బీఆర్ఎస్ లీగల్ టీం తో కలిసి ఎనలేని కృషి చేశారని మంచర్ల శ్రీనివాస్ ప్రశంసించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల ఉద్యమాలను అణిచివేయాలని చూస్తే అది ప్రభుత్వ అవివేకమే అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# సమగ్రా శిక్షా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి




నారాయణపేట,డిసెంబర్18, (నగర నిజం ):రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖలో పనిచేస్తున్న 19600మంది ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ డిమాండ్ చేసారు. జిల్లా కేంద్రంలో జరుగుతున్న ఉద్యోగుల సమ్మె లో పాల్గొని మాట్లాతూ విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగులను గత 20సంవత్సరాలుగా ప్రభుత్వం వెట్టిచాకిరి చేసుకుంటుందన్నారు. వెంటనే వెంటనే ప్రభుత్వం వీరిని విద్యాశాఖలో విలీనం చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేసారు. ఉద్యోగులు చేస్తున్న. పోరాటానికి వ్యవసాయ కార్మిక సంఘం మద్దత్తుగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జి వెంకట్రామారెడ్డి, వెంకటప్ప మద్దత్తు ఇచ్చి పాల్గొన్నారు.

# కొత్తూరులో ఇంటింటా ఇందిరమ్మ ఇండ్ల సర్వే హాజరైన కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్



షాద్నగర్ ప్రతినిధి డిసెంబర్ 18 నగర నిజం కొత్తూరు మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్ మేనేజర్ సిల్వేరి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ కోశాధికారి చింత సాయి తేజశ్వర్, ఇందిరమ్మ ఇండ్ల కోసం మున్సిపాలిటీలో ప్రజపాలనలో వచ్చిన ధరఖాస్తుల ఆధారంగా యాప్ ద్వారా సర్వే చేసి లబ్దిదారులను ఎంపిక చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహబూబ్ నగర్- మహాజన సభ సమావేశం

- డి సి సి బి చైర్మన్ మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి




మహబూబ్నగర్ జిల్లా : నగర నిజం డిసెంబర్ 18 జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ లిమిటెడ్ మహబూబ్నగర్ జిల్లాలోనీ మహాజనసభ సమావేశం బుధవారం నాడు మహబూబ్నగర్ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగింది బ్యాంకు అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 30 వ తేదీ నాటికి బ్యాంకు యొక్క డిపాజిట్లు దాదాపుగా 400 కోట్లకు చేరుకున్నాయని మరియు నేటి వరకు బ్యాంకు ద్వారా 670 కోట్ల స్వల్పకాలిక రుణాలు, 170 కోట్ల దీర్ఘకాలిక రుణాలు మరియు 286 కోట్ల రుణాలను వివిధ ప్రయోజనాలకు గాను రైతులకు మరియు వినియోగదారులకు అందజేశామని తెలియజేశారు. అదేవిధంగా రుణ వసూళ్లలోనూ ప్రగతిని కనబరుస్తూ ఆర్ బీఐ నుండి వీక్ బ్యాంక్ స్టేటస్ తొలగిపోయేలా ఉద్యోగులు కృషి చేశారనితెలియజేశారు. అంతేకాకుండా ఆర్ బీఐ ఐ వారి అనుమతితో త్వరలోనే బ్యాంకు వినియోగదారులందరికీ మొబైల్ బ్యాంకింగ్ మరియు యూపీఐ సేవలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం లో మార్చి 31 నాటికి 1800 కోట్ల టర్నో బిజినెస్ టర్నోవర్ ను లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఉమ్మడి జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షులు మామిళ్ళపల్లి విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు ఉపాధ్యక్షులు కొరమోని వెంకటయ్య , బ్యాంకు ముఖ్య కార్యనిర్వహణ అధికారి పురుషోత్తం రావు , డైరెక్టర్లు మరియు ఉమ్మడి జిల్లాకు సంబందించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, వివిధ సంఘాల అధ్యక్షులు మరియు బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# రూ.9 లక్షల సి.ఎస్.ఆర్ నిధులతో అభివృద్ధి పనులు

- ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ఎంతో ఉన్నతమైన సేవ : వీర్లపల్లి భాగ్యరెడ్డి



మేడ్చల్ డిసెంబర్ 18 (నగర నిజం) మేడ్చల్ మండలంలోని డబిల్ పూర్ గ్రామంలోని ప్రభుత్వ ప్రైమరి పాఠశాలలో ఫ్లోరింగ్ టైల్స్ పనులను బుధవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీర్లపల్లి భాగ్యరెడ్డితో కలిసి అడ్వాంట సీడ్స్ పరిశ్రమ బృందం రూ. 9 లక్షల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభించారు.రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని అడ్వాంట సీడ్స్ పరిశ్రమ గ్లోబల్ సీడ్స్ ప్రొడక్షన్ ప్లానర్ జి.వెంకటరఘురాం, సీఎస్ఆర్ మేనేజర్ రేణిత తెలిపారు. పరిశ్రమకు వచ్చే ఆదాయంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడం ఎంతో ఉన్నతమైన సేవ అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వీర్లపల్లి భాగ్యరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యను నేర్చుకుంటున్న విద్యార్థులకు అడ్వాంట సీడ్ పరిశ్రమ సౌకర్యాలు కల్పించడం సంతోషమని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అడ్వంట సీడ్ పరిశ్రమ గ్లోబల్ సీడ్ ప్రొక్యూర్మెంట్ మేనేజర్ పరమేష్, సేఫ్టీ లీడ్ లాగ సతీష్, సప్లై చైన్ ప్లానర్ శశి శేఖర్, పర్చెస్ ఎగ్జిక్యూటివ్, సోమనాథ్, డబిల్ పూర్ గ్రామ నాయకులు గౌస్, తలారి అశోక్, పి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్ సంతలో జరిగే దొంగతనాలకు నివారించండి

- ఆదిభట్ల ఎస్ఐ రాజుకు బీఎస్పీ నాయకుల వినతి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం ) : తుర్కయంజాల్ లో ఆదివారం సంతలో జరుగుతున్న దొంగతనాలను నివారించాలని బీఎస్పీ మున్సిపల్ అధ్యక్షులు పట్నం రమేష్ కురుమ అన్నారు. ఈ మేరకు బీఎస్పీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఆదిభట్ల ఎస్ఐ రాజును కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పట్నం రమేష్ కురుమ మాట్లాడుతూ...తుర్కయంజాల్ లో ప్రతి ఆదివారం సంత జరుగుతుందని అన్నారు. మున్సిపల్ ప్రజలు, చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు సంతకు భారీ సంఖ్యలో వస్తుంటారని తెలిపారు. సంతలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. సెల్ ఫోన్లు, జేబు దొంగతనాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. దొంతనాల వల్ల వారు ఆర్థికంగా కూడా నష్టపోతున్నారని పేర్కొన్నారు. కాబట్టి ప్రతి ఆదివారం జరిగే సంతలో జేబు దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షించాలని కోరారు. ప్రతి ఆదివారం సంతలో బైక్ పెట్రోలింగ్ నిర్వహించాలని కోరారు. వరుసగా దొంగతనాలకు పాల్పడుతున్న వారిని పోలీసులు పట్టుకోవాలని కోరారు. దొంగలను పట్టుకొని దొంగతనాలకు నివారించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ మున్సిపల్ ఉపాధ్యక్షులు లపంగి రాజు, ప్రధాన కార్యదర్శి మల్లేల రఘు, సీనియర్ నాయకులు జంతుక సైదులు, చెట్టుపల్లి వాసుదేవ్, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మూడవత్ రాములు భౌతిక కాయానికి నివాళులు అర్పించి కటుంబానికి ఆర్థిక సాయం అందించిన

### యువ నాయకులు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్




వనపర్తి జిల్లా: నగర నిజం:వనపర్తి మండలం,కాశింనగర్ ఎర్రగట్టు తాండకీ చెందిన మూడవత్ రాములు బుధవారం రోజున అనారోగ్యం తో మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ గ్రామ యువకులు హనుమంతు నాయక్, నీలేష్ నాయక్,గోపాల్ నాయక్, రాము నాయక్, గోపాల్ నాయక్ మరియు గ్రామస్తులు వనపర్తి జిల్లా యువనాయకుడు ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కి సమాచారం ఇవ్వగా సాయి యాదవ్ రాములు భౌతిక కాయానికి నివాళులర్పించి మృతుని కుటుంబానికి పరామర్శించి మనోధైర్యం నింపి కుటుంబానికి 5000 రూ రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది ఆయనతోపాటు ఎర్ర సాయి ప్రసాద్ యాదవ్ బృందం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు అగ్రోస్ తూప్రాన్ రెండవ కేంద్రాన్ని ప్రారంభించిన గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి,




మెదక్ బ్యూరో /నగర నిజం: తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని ఎస్బిఐ బ్యాంకు ఆపోజిట్ లో నూతనంగా రైతు ఆగ్రోస్ రెండు కేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే తుమ్మకుంట నర్సారెడ్డి వారితో పాటు బొల్లు వెంకటేష్ , బొల్లు నరేందర్ తూప్రాన్ వాస్తవ్యులు ఆగ్రోస్ కేంద్రాన్ని ప్రారంభించడానికి ముఖ్య అతిథిగా నర్సారెడ్డిని ఆహ్వానించడం జరిగింది. ఆగ్రోస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ మామిళ్ళ కృష్ణా జ్యోతి, వైస్ చైర్మన్ నంద్యాల శ్రీనివాస్, కౌన్సిలర్లు రవి గుప్తా, భగవాన్ రెడ్డి, శ్రీశైలం గౌడ్, రవీందర్ రెడ్డి, నర్సోజి, రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు విశ్వరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నాగరాజు గౌడ్, ఉమర్, అనిల్, తీగల అజయ్, దుర్గం నగేష్, మాజీ కౌన్సిలర్ ధనరాజ్, పల్లె అంజయ్య, నరసింగరావు, రాములు, జానీ,షరీఫ్, ఆసిఫ్, షరీఫ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 2022- 23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి మిల్లర్లు వెంటనే సక్సస్ ఫుల్ బిడ్డర్ కు అప్పగించాలి

- నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సమావేశం




వనపర్తి జిల్లా : నగర నిజం: జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో బుధవారం నాడు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2022-23 రబీ సీజన్ వేలం వేసిన ధాన్యానికి సంబంధించి మిల్లర్లు సక్సస్ ఫుల్ బిడ్డర్ కు అప్పగించాలని ఆదేశించారు. ఈ విషయంలో రైస్ మిల్లర్లు నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ విషయంలో సహకరించిన మిల్లర్లకే రాబోయే రోజుల్లో ధాన్యం ఇవ్వడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు సమావేశంలో సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన ఏర్పాట్లు చురుకుగా సాగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్, బ్యూరో/ నగర నిజం డిసెంబర్-18.బుధవారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో సభా ప్రాంగణం, మరియు ఎలిప్యాడ్ ను, సేంద్రియ ఉత్పత్తుల ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయు స్థలాలను నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ సర్దార్ సింగ్, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందు, కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ సంబాజీ దత్తాత్రేయ నస్కర్, కృషి విజ్ఞాన కేంద్రం డాక్టర్ రవి కుమార్ సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముందుగా సీటింగ్ ఏరియా, సభా ప్రాంగణం, ఏలిఫ్యాడ్, సేంద్రియ ఉత్పత్తులు ఎగ్జిబిషన్, తదితర ఏర్పాట్లపై ప్రణాళిక బద్ధంగాఅధికారులకు తగు సూచనలు సలహాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25న ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పర్యటన నేపథ్యంలో సమయం దగ్గర పడుతున్నందున ఏర్పాటు చురుకుగా సాగాలని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు, ప్రభుత్వం తరఫున చేస్తున్న ఏర్పాటులపై ప్రణాళిక బద్ధంగా వివరించారు. కౌడిపల్లి మండలం రైతుల భూములలో ఎలిఫాడ్స్ ఏర్పాటు చేయుచున్న సందర్భంలో కార్యక్రమం అనంతరం. వారికి భూమిని వారికి అప్పజెప్పాలన్నారు.సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు, ముఖ్య అతిథులను ఆకట్టుకునే విధంగా ఉండాలన్నారు. సేంద్రియ వ్యవసాయంపై 500 మంది రైతులు ఇతర రైతులు-300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొంటారన్నారు.



# అయ్యప్ప దర్శనానికి వెళ్లి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ప్రాణ స్నేహితులు

- తమిళనాడు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం లో ఇద్దరు కాటేదాన్ వాసుల దుర్మరణం
- అయ్యప్ప దర్శనానికి వెళ్లి తిరిగి వస్తూ తిరిగిరాని లోకాలకు వెళ్లిన ప్రాణ స్నేహితులు డాక్టర్ సీతారాం, డాక్టర్ పోతన
- ప్రమాదంలో సీతారాం కుమారుడి తో పాటు డ్రైవర్ శివకుమార్ కు తీవ్ర గాయాలు.
- తమిళనాడులోని దేవదాస్ పట్టి వద్ద ప్రమాదం






రాజేంద్రనగర్, డిసెంబర్ 18(నగరనిజం ప్రతినిధి):వారిద్దరూ ప్రాణ స్నేహితులు.... ఇద్దరూ డాక్టర్లే... వైద్య వృత్తితో ప్రజలకు సేవలందిస్తున్న ఆ ప్రాణ స్నేహితులను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. ఫలితం... దైవదర్శనానికని శబరిమల వెళ్లిన ఆ ప్రాణ స్నేహితులు రోడ్డు ప్రమాదానికి గురై తిరిగిరాని లోకాలకు తరలి వెళ్లారు. మృతులు రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కాటేదాన్, బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతాలకు చెందిన డాక్టర్ సీతారాం, డాక్టర్ పోతన గా తమిళనాడు పోలీసులు గుర్తించారు.తమిళనాడు లో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో ఆ ప్రాణ స్నేహితులు ఇద్దరూ ప్రాణాలు కోల్పోవడం ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుల కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ బాబుల్ రెడ్డి నగర్ ప్రాంతానికి చెందిన డాక్టర్ సీతారాం,అతని ప్రాణ స్నేహితుడు డాక్టర్ పోతన, సీతారాం అబ్బాయి తో పాటు డ్రైవర్ శివకుమార్ తో కలిసి వారం రోజుల క్రితం క్వాలిస్ ఎక్స్ ఎల్ 6 వాహనంలో శబరిమల తీర్థయాత్ర వెళ్లారు. ఈ మేరకు శబరిమలలో అయ్యప్ప స్వామి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా తమిళనాడు రాష్ట్రం తేని జిల్లా పరిధిలోని దేవదాన్ పట్టి వద్ద ఎదురుగా వస్తున్న ఓ బుల్లేరో వాహనం వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ డాక్టర్ పోతన అక్కడికక్కడే మృతి చెందగా... తీవ్రంగా గాయపడ్డ అతని ప్రాణ స్నేహితుడు సీతారాం ను స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలిస్తుండగా ప్రాణాలు విడిచాడు. కాగా ఈ ప్రమాదంలో సీతారాం అబ్బాయి తో పాటు డ్రైవర్ శివకుమార్ కు తీవ్ర గాయాలు కావడంతో వారిని తమిళనాడు పోలీసులు స్థానిక ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారిద్దరు చావు బతుకుల మధ్యన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు మృతుల కుటుంబ సభ్యులు తెలిపారు. దైవదర్శనానికి వెళ్లి వస్తూ ప్రాణ స్నేహితులు ఇద్దరూ తిరిగిరాని లోకాలకు వెళ్లిపోవడంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొంది. ప్రాణ స్నేహితులు డాక్టర్ సీతారాం, డాక్టర్ పోతన ఆకస్మిక మరణం పట్ల స్థానిక నేతలు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కాగా పోస్టుమార్టం అనంతరం గురువారం సాయంత్రం లేదా శుక్రవారం ఉదయం డాక్టర్ సీతారాం, డాక్టర్ పోతన మృతదేహాలు హైదరాబాద్ చేరుకునే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది.

# ఈ నెల 25న ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్ నర్సాపూర్ రాక

- ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయ అవగాహన సదస్సు
- తునికి కృషి విజ్ఞాన కేంద్రం వేదికగా 1500 మంది రైతులకు శిక్షణ



మెదక్ బ్యూరో/నగర నిజం: తూప్రాన్ తూప్రాన్, డిసెంబర్, 18. తెలంగాణ రైతులకు సేంద్రీయ వ్యవసాయం, పంటలు, ఉత్పత్తుల పై అవగాహన కల్పించేందుకు డిసెంబర్ 25న నర్సాపూర్ మండలం తునికి గ్రామ శివారులోని కృషి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సదస్సు కు ముఖ్య అతిథిగా భారత ఉపరాష్ట్రపతి జగదీప్ దన్ ఖర్ విచ్చేస్తున్నట్లు తెలంగాణ ప్రాంత గో సేవా ప్రముఖ్ వెంకట నివాస్ తెలిపారు. బుదవారం తూప్రాన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు సేంద్రీయ వ్యవసాయ అవగాహన సదస్సు ను నర్సాపూర్ మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రం వేదికగా 1500 మంది రైతులకు శిక్షణ ఇవ్వడానికి నిష్ణాతులైన వ్యవసాయ శాస్త్రజ్ఞులు విచ్చేస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ తరగతులు ఈ నెల 25 ఉదయం 12 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సాపూర్ దగ్గర గల తునికి లోని కృషి విజ్ఞాన కేంద్రం, ఏకలవ్య ఫౌండేషన్, తెలంగాణ గో సేవా విభాగం సమన్వయంతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గోశాల లను పరిశిలించి, వాటి సంరక్షకులతో చర్చించి మౌలిక వసతుల గురించి తెల్సుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ ప్రాంతంలో ఎన్ని గోషాలాలు ఉన్నాయనే విషయం పై నివేదిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గో సేవా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, తూప్రాన్ సుష్మా హాస్పిటల్ అధినేత డాక్టర్ ప్రదీప్ సింహ, రాజన్ టైలర్ పి.రాజు భయ్యా, ఎపూరీ రాజు భయ్యా, తాటి విఠల్, జానకిరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యా బోధనలో సమూల మార్పులు అవసరం

- విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనా మెలుకువలు అవసరం
- ఇంటర్ ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ స్టూడెంట్ కళాశాల వారీగా విభజించి ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలి
- ఇంటర్మీడియట్లో 100% ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేయాలి
- ఇంటర్మీడియట్ పాస్ పర్సంటేజ్ లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి
- డ్రాప్స్ తగ్గించాలి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/నగర నిజం మెదక్ జిల్లా ఇంటర్మీడియట్ 100% ఉత్తీర్ణత లక్ష్యంగా సంబంధిత ప్రిన్సిపల్ పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో ఇంటర్మీడియట్ అధికారి మాధవి ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ కళాశాలల ప్రిన్సిపల్స్ తో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని వసతులు మెరుగుపరుస్తుందని దానికి అనుగుణంగా లక్ష్యాలను సాధించడంలో నిరంతరం శ్రమించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఇంటర్మీడియట్ పాస్ పర్సంటేజ్ పెరగాలంటే డ్రాప్ అవుట్స్ నివారించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఎవరైతే విద్యార్థులు పదవ తరగతి పాసైనవారికి ఇంటర్మీడియట్లో 100% ఎన్రోల్మెంట్ జరగాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో ప్రతి యొక్క విద్యార్థి హాజరు శాతాన్ని గమనించాలన్నారు గ్రౌండ్ బేస్ లెర్నింగ్ విధానాన్ని అమలుపరిచి బోధన నైపుణ్యాలు మెరుగుపరచాలన్నారు నారాయణ చైతన్య కళాశాలలకు దీటుగా బోధన జరగాలన్నారు ఇంటర్మీడియట్ చదువులతో ఏ ఒక్కరికి ఉద్యోగం అనేది సాధ్యపడదని మినిమం క్వాలిఫికేషన్ డిగ్రీగా ఉన్నదని చెప్పారు ఇంటర్ ఫస్టియర్ సెకండియర్ కళాశాల వారీగా ప్రత్యేక యాక్షన్ ప్లాన్ తయారు చేయాలన్నారు గత సంవత్సరం సెకండ్ ఇయర్ లో ఉత్తీర్ణత అయిన వారిని దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం లక్ష్యాల మేరకు ఈ శాతాన్ని పెంపు దిశగా కృషి చేయాలి అన్నారు డ్రాప్స్ తగ్గించాలి బోధన నైపుణ్యాలు మెరుగుపడాలి, విద్యార్థులతో మమేకమై గుణాత్మక విద్యను అందించాలని చెప్పారు.విద్యా బోధనలో సమూల మార్పులు తీసుకోవాలని విద్యార్థులకు ఫిజిక్స్ అంటే భయాన్ని విడాలని అన్ని సబ్జెక్టుల మీద దృష్టి పెట్టి గుణాత్మక విద్య బోధించాలన్నారు, స్టూడెంట్ వారీగా యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని చెప్పారు సిలబస్ ముగింపుకు దగ్గరలో ఉందని ప్రాధాన్యత పాఠ్యాంశాలను రివిజన్లో భాగంగా మరలా బోధించాలని చెప్పారు. బట్టి ఇజాన్ని పక్కనపెట్టి ఫార్ములా గురించి విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చెప్పాలన్నారు ఇంటర్మీడియట్ పూర్తి అయిన వెంటనే బాల్య వివాహాలు చేయడానికి విద్యార్థిని తల్లిదండ్రులు పూనుకుంటారని వీటిని నిర్మూలించాలంటే జిల్లాసంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో చర్యలు చేపడతామన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రిన్సిపల్స్, తదితరులు పాల్గొన్నారు

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ముందస్తుగా లోక రక్షకుని యేసు జన్మదిన వేడుకలు






నగర నిజం తాండూర్ ప్రతినిధి డిసెంబర్ 18:యేసు ప్రేమ పరిచర్యలు సరైన మార్గం ప్రార్ధన మందిరంలో ముందస్తుగా లోక రక్షకుని జన్మదిన వేడుకలు ఈ కార్యక్రమమును స్థానిక సంఘ కాపరి కత్తి విక్టర్ మోజస్ గౌడ్ నిర్వహింస్తున్నారు ఈ కార్యక్రమానికి ప్రసంగికులుగా మెథడిస్ట్ డి ఎస్ జనార్ధన్ మరియు రోహి పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు స్టీవెన్సన్ సతీష్ హాజరవుచున్నారు. మరియు ప్రత్యేక ఆహ్వానితులు ప్రత్యేక అతిధులు హాజరవుతున్నారు వారితోపాటు సంఘ సభ్యులు మరియు ప్రియమైన ఆత్మీయ స్నేహితులందరూ హాజరవుతున్నారు ఈ కార్యక్రమంలో కత్తి విక్టర్ మోజస్ గౌడ్ మాట్లాడుతూ క్రైస్తవ్యం అనేది మతం కాదు ఇది పరిశుద్ధమైన మార్గము ఒక వ్యక్తి జీవితంలో అంతరంగములో వచ్చే మార్పు ఈ మార్పుకు గాను ప్రతి మానవుడు తన జీవిత విధానాన్ని మార్చుకొని సత్యం మార్గంలో సంతోషముతో గడపాలి అనేది క్రీస్తు యొక్క ప్రాణ త్యాగమునకు ముఖ్యమైన ఉద్దేశము క్రీస్తు సమస్త మానవాళి గురించి వారి యొక్క విడుదలను గురించి ప్రాణ త్యాగం చేశాడు ఆయన దేవుడుగా ఆ కార్యమును విజయవంతముగా జరిగించాడు కావున ఏసుక్రీస్తును దేవునిగా అంగీకరించడం అంటే పాత జీవితాన్ని మార్చుకొని పరిశుద్ధమైన జీవితంలో ఉంటామని ఒప్పుకొనడము అని తెలియజేశారు ఈరోజు అనగా గురువారము 19 -12 -2024 సాయంత్రము 6:30 గంటలకు ఈ లోక రక్షకుని జన్మదిన వేడుకలు మరియు విందు కార్యక్రమము జరుపబడును. కావున ఈ వార్త అందిన వారందరూ గొప్ప మనసుతో హాజరు కాగలరని తెలియ జేయుచున్నాము.

# నేషనల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనబోయే తెలంగాణ సబ్ జూనియర్ బాల,బాలికల జట్ల.



మెదక్ బ్యూరో/ నగర నిజం. మనోహరాబాద్: జమ్మూ కాశ్మీర్ లో 20-12-2024 నుండి 24-12-2024 వరకు జరిగే 37వ సబ్ జూనియర్ నేషనల్ సాఫ్ట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొనబోయే తెలంగాణ సబ్ జూనియర్ బాల,బాలికల జట్లకు మనోహరాబాద్ మండల్ కేంద్రానికి చెందిన ర్యాకల శ్రీకృతి గౌడ్ టేక్మాల్ గీతికారెడ్డి నిశాంత్ ప్రాతినిధ్యం వహిస్తున్నందున వీరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలయజేశారు.

# పదవ తరగతి విద్యార్థులకు అల్పాహారం





కొల్లాపూర్ డిసెంబర్ 18 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) పానుగల్ మండలం ఉన్నత పాఠశాల చింతకుంట పాఠశాలలో ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులకు బుధవారం అల్పాహార ఏర్పాటు కార్యక్రమాన్ని దాతలు బాదగౌని శారద కుమార్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.శ్రీనివాసులు, బాదగౌని ప్రవళిక పాఠశాల జి హెచ్ ఎం సెక్యా నాయక్ మరియు ఉపాధ్యాయులు ఏ ఏ పి సి ఛైర్మెన్ కవిత, గ్రామ యువత పాల్గొన్నారు. కార్యక్రమం లో ఎం ఈ ఓ మాట్లాడుతూ... జిల్లా లోనే అల్పాహారం ఏర్పాటు చేసిన మొదటి పాఠశాల అంటూ దాతలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు దాతలకు ధన్యవాదాలు తెలిపారు.

# వైఎస్ షర్మిల ఏపీటీపీసిసి అధ్యక్షురాలుకు జన్మదిన శుభాకాంక్షలు

- ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీస్ లో కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న శేరి సతీష్ రెడ్డి.



కూకట్పల్లి డిసెంబర్ 18,(నగర నిజం ప్రతినిధి నగేష్) :డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాజకీయ వారసురాలు వైఎస్ షర్మిల ఏపీటీపీసిసి అధ్యక్షురాలుకు జన్మదిన సందర్భంగా ఎస్ ఎస్ ఆర్ క్యాంప్ ఆఫీస్ లో కేక్ కటింగ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో , కూకట్పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ, షర్మిలమ్మ వైయస్సార్ అడుగుజాడల్లో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా గవర్నమెంట్ ఏర్పడేలాగా ఫైట్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లాగా ఎన్ డి ఏ కూటమి మీద వారు ఇచ్చిన హామీలు మీద ఒకటి నెరవేర్చలేరని ప్రజల్లోకి తీసుకొని వెళ్లి చెప్పేదే చేస్తాం చేసేదే చెప్తాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని షర్మిలమ్మ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథి ఏపీటీపీసీసీ కాసరగడ్డ నాగార్జున, కాంగ్రెస్ పార్టీ ఏపీ రాష్ట్ర అధికార ప్రతినిధి. కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, మేకల మైకల్, ఫణింద్ర కుమార్, రేష్మ, రామకృష్ణారెడ్డి, బాబురావు (కె. బి.ఆర్), నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదు

- కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్
- రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం) : అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం తగదని కౌన్సిలర్, టీపీసీసీ సభ్యులు కాకుమాను సునీల్ అన్నారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ 18 వ వార్డు శాంతినగర్ కాలనీలో రూ.10 లక్షలతో స్థానిక కౌన్సిలర్ కాకుమాను సునీల్ సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాకుమాను సునీల్ మాట్లాడుతూ... అభివృద్ధి పనుల్లో నాణ్యత తప్పకుండా పాటించాలన్నారు. విడతల వారీగా అన్ని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వివరించారు. 18 వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డిల సహకారంతో 18 వ వార్డును అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. కాలనీల వాసుల అభివృద్ధి,సంక్షేమమే తమ లక్ష్యమని అన్నారు. కాలనీల వాసులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి ఇబ్బందులూ ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. మున్సిపాలిటీలో తమ వార్డు బ్రహ్మాండంగా అభివృద్ధిలో దూసుకెళ్తుందని పేర్కొన్నారు. అనంతరం కాలనీ వాసులు కాకుమాను సునీల్ ను శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో శాంతినగర్ కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

- కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం ) : తెలంగాణ ప్రభుత్వం అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని కుంట్లూర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్దిటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇండ్లను కేటాయించి నిరుపేదలను ఆదుకోవాలన్నారు. బుధవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ...ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని గ్రామాల్లోని పేదలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారని అన్నారు. గ్రామాల్లో అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారని, ఇందిరమ్మ కమిటీలను కూడా గ్రామాల్లో వేశారన్నారు. అందులో నిజమైన లబ్దిదారులను ఎంపిక చేయాలని ఆయన కోరారు. ఇండ్లు లేక ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి వారిని గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇంటి స్థలం సైతం కేటాహించి, ఇండ్లు నిర్మించి ఇస్తే నిరుపేదలను అదుకున్నవారవుతారని తెలిపారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాల్లో పేదలు ఎన్నో ఆశలు పెట్టుకొని జీవనం సాగిస్తున్నారన్నారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. అధికారులు, రాజకీయ ఒత్తిడులకు గురి కాకుండా నిజమైన అబ్దిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- డైట్, కాస్మొటిక్ చార్జీల పెంపు శుభ పరిణామం
- దేశ చరిత్రలో రైతు రుణమాఫీ చారిత్రాత్మకం
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం ) : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తుందని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ జోర్క గీతా శ్రీరాములు ముదిరాజ్ అన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా కామన్ డైట్ కార్యక్రమం ప్రవేశపెట్టడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ. 21 వేల కోట్లు వెచ్చించి ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం సఫలమైందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాస్వామిక పరిపాలన కొనసాగుతుందని పేర్కొన్నారు. సన్నాహాలకు ప్రోత్సాహకంగా క్వింటాల్ కు రూ.500 లను రైతులు పొందుతుంటే ప్రతిపక్షాలు తట్టుకోలేకపోతున్నాయని ఆరోపించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. కామన్ డైట్ కార్యక్రమం అమలుతో వసతి గృహాల్లో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. కామన్ డైట్ కార్యక్రమం అమలుతో రాష్ట్రంలోని అన్ని హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు ఆరోగ్యకరమైన పౌష్టిక ఆహారం లభిస్తుందన్నారు. విద్యార్థులు కామన్ డైట్ కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కామన్ డైట్ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు 40 శా తం మెస్ ఛార్జీలు, 200 శాతం కాస్మోటిక్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు ఎంతో మేలు చేసిన సిఎం రేవంత్ రెడ్డికి ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు వసతి గృహాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న కనీస సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి గొప్ప ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పేద విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. విద్యార్థుల అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని వారు పేర్కొన్నారు.

# దైవ చింతనతో.. మానసిక ప్రశాంతత

**రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య**

**శ్రీ మల్లిఖార్జున స్వామి దీవెనలు ప్రజలందరిపై మెండుగా ఉండాలి**

**మునగనూరులో శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ప్రతిష్ట మహొత్సవం**



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దీవెనలు ప్రజలందరిపై మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. బుధవారం తుర్కయంజాల్ మున్సిపల్ పరిధిలోని మునగనూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామి దేవాలయం మల్లన్న గుట్ట ప్రాంగణంలో నవగ్రహ నందిదేవత ప్రతిష్ట మహొత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని నవగ్రహ దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ...శ్రీ మల్లిఖార్జున స్వామి అనుగ్రహంతో ప్రజలంతా సుఖ,సంతోషాలతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. సకాలంలో వర్షాలు కురవాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతన్నలు సుభిక్షంగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దీవెనలతో ప్రజలంతా అష్టఐశ్వర్యాలతో కలకాలం చల్లగా వర్ధిల్లాలని వేడుకున్నారు. మునగనూర్ గ్రామ ప్రజలపై శ్రీ మల్లిఖార్జున స్వామి దివ్య ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. భక్తి భావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరూ భక్తితో పాటు సేవాభావాలను కలిగి ఉండాలన్నారు. నేటి సమాజంలో మానవుడు మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాడని, ఒత్తిడిని దూరం చేసుకునేందుకు భక్తిమార్గం ఎంతగానో దోహదపడుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వేముల స్వాతి అమరేందర్ రెడ్డి, సంగీత మోహన్ గుప్తా, దాతలు మేకం లక్ష్మయ్య, దనమ్మ, వేముల భాస్కర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# మంకాల కరుణాకర్ భవిష్యత్తులో మరింతగా ఎదగాలి

- ఆకాంక్షించిన రాయపోల్ గ్రామస్తులు
- ఏఎంసీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ కు సన్మానం



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 ( నగరనిజం) : మంకాల కరుణాకర్ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని రాయపోల్ గ్రామస్తులు ఆకాంక్షించారు. ఈ మేరకు బుధవారం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూతనంగా ఎన్నికైన మంకాల కరుణాకర్ ను పొలగోని శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో గ్రామస్థులు శాలువాతో ఘనంగా సత్కరించి, పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాయపోల్ గ్రామస్థులు మాట్లాడుతూ...చిన్న వయసులోనే మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా ఎన్నిక కావడం రాయపోల్ గ్రామానికే శుభ పరిణామం అన్నారు. రైతుల శ్రేయస్సు కోసం అనునిత్యం పరితపించాలని కోరారు. రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. రైతుల అభివృద్ధి కోసం పాటులడాలన్నారు. గ్రామాభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తూ, ఆపదలో ఉన్నవారికి చేయూతనిస్తూ గ్రామ ప్రజలందరీ మన్ననలు పొందుతూ తనదైలి శైలిలో కరుణాకర్ అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని తెలిపారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ తన సేవలను అందించాలని కోరారు. మంకాల కరుణాకర్ భవిష్యత్తులో మరింతగా ఎదగాలని, మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఇబ్రహీంపట్నం ఏఎంసీ వైస్ చైర్మన్ గా ఎన్నికైన మంకాల కరుణాకర్ పట్ల గ్రామస్థులు, పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో పోలగోని శంకర్ గౌడ్, గ్రామస్థులు తదితరులున్నారు.

# మొయినబాద్ మున్సిపాలిటీని చిలుకూరు బాలాజీ పేరుతో ఏర్పాటు చేయాలి

## తెలంగాణ తిరుపతిగా పేరొందిన చిలుకూరు బాలాజీ ఉన్న చిలుకూరు పేరుతో కొత్త మున్సిపాలిటీ ని ప్రతిపాదించాలి

### జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి



మొయినాబాద్ డిసెంబర్ 18( నగర నిజం )కొత్తగా మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీగా మారిస్తే మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని ప్రభుత్వం ఎవరి ప్రయోజనాల కోసం మున్సిపాలిటీ ఏర్పాటు చేస్తోందని ఆయన మండిపడ్డారు ఒకవేళ మున్సిపాలిటీ చేయాలనుకుంటే మొయినాబాద్ మండల కేంద్రంగా కొత్త మున్సిపాలిటీ పరిధిలో అధిక జనాభా మరియు రెవెన్యూ చిలుకూరు గ్రామంలోనే ఉన్నందున కొత్త మున్సిపాలిటీకి చిలుకూరు బాలాజీ పేరును ప్రతిపాదించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి పేర్కొంటున్నారు చిలుకూరి గ్రామంలో గ్రామస్తుల వివరణ తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు మొయినాబాద్ మండలంలోని అజీజ్ నగర్ హిమాయత్ నగర్ ఎన్కేపల్లి చిలుకూరు, పెద్దమంగళారం సురంగల్ ఈ 6 గ్రామాలను కలుపుతూ కొత్త మున్సిపాలిటీ కానీ జనాభా, రెవెన్యూ అధికంగా ఉన్న చిలుకూరు గ్రామపంచాయతీలో కొత్త మున్సిపాలిటీని ప్రతిపాదించాలని జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి కోరారు.

# ఘనంగా 18 వ అయ్యప్ప స్వామి మహా పడిపూజ





నగర నిజం / వనస్థలిపురం : ముద్ద గోని నగేష్ గౌడ్, చిరియాల్ లింగం, దాస్ గౌడ్, పృథ్వీరాజ్, అశోక్ సింగ్, యాది,నాగరాజ్,శీను, సత్యనారాయణ, ఓంకార్, ముద్ద గోని సురేష్ గౌడ్,గురుస్వామి సమక్షంలో, మాద శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో 18 వ ,మహా పడిపూజ శాంతినగర్, రోడ్ నెంబర్ 3, వనస్థలిపురంలో బుధవారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజకు దాదాపు 450 మంది పైగా భక్తులు పాల్గొన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాద శంకర్ మాట్లాడుతూ, ప్రతి ఏటా ఇదే విధంగా ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహిస్తున్నమని తెలిపారు. అయ్యప్ప దయవల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో బాగుండాలని కోరారు. అయ్యప్ప ఆశీస్సులతో ప్రతి సంవత్సరం కూడా ఇంతే ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తదితరులు పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

# దేశ సంపదను పారిశ్రామికవేత్తలకు కట్టబెడుతున్న మోడీ

- కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎండగడతాం
- పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీతా వేణుగోపాల్ రెడ్డి



ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 18 (నగరనిజం) : ప్రధాని నరేంద్ర మోడి అనుసరిస్తున్న నిరంకుశ విధానాల వల్లనే పేదలు మరింత దారిద్రంతో కుంగిపోతున్నారని, బడా పారిశ్రామికవేత్తలు మరింత ఉన్నతస్థితికి ఎదగడానికి దోహదం చేస్తున్నాయని పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం వారు ఒక ప్రకటనలో మాట్లాడుతూ... ప్రజల కష్టార్జితాన్ని కేంద్రం బడా పారిశ్రామికవేత్తలైన ఆధాని, అంబానీలకు కట్టబెడుతున్నారని దుయ్యబట్టారు. దేశ సంపదను నరేంద్ర మోడి గౌతం ఆదానికి అడ్డదారుల్లో దోచి పెడుతున్నారని, ఈ విషయంలో ప్రజలు మేల్కోని కేంద్రం అనుసరిస్తున్న విధానాలు దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నేడుతున్నాయని తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. వ్యాపార మోసగాడు ఆదానిపై అమెరికాలో కేసు నమోదు కావడం భారతదేశ ప్రతిష్టను దెబ్బతీశారని పేర్కొన్నారు. అలాంటి బడా చోరులకు మోడి అండగా నిలుస్తున్నారన్నారు. మణిపూర్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారైనా పర్యటించకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు.

# స్నేహపురి కాలనీ లోని గణేష్ ఆయిల్ మిల్ అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందింది...








కొత్తపేట్/నగర నిజం : కొత్తపేట్ పరిధి స్నేహపూరి కాలనీ శ్రీనివాస్ హోటల్ పక్కన ప్రొపరైటర్ చంద్రశేఖర్ నెత్రుత్వంలో ఏర్పాటు చేసిన గణేష్ ఆయిల్ మిల్ తమ ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ తో అనతి కాలం లోనే విశేష ప్రజాధరణ పొందుతుంది. ఈ సందర్బంగా ప్రొపరైటర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ మా వద్ద సుచి శుభ్రతతో, మంచి క్వాలిటీతో, సరికొత్త రుచితో అందుబాటు ధరల్లో డ్రై ఫ్రూట్స్, మిల్లెట్స్, ఆర్గానికి ఫుడ్స్, అన్ని రాకలైన గానుగ నూనెలు అక్కడే మీ ముందు తయారు చేసి స్వచ్ఛమైనది విక్రయిస్తామని అన్నారు. అలాగే బియ్యం, పప్పులు, కారం, వెల్లుల్లి, అల్లం, ఉల్లిపాయ, పస్పు, బేకరీ ఐటమ్స్, మిల్లెట్స్ ఫాస్ట్ ఫుడ్ ఐటమ్స్, బ్రౌన్ షుగర్, బెల్లం లభిస్తాయని తెలిపారు. మావి మొత్తం 4 బ్రాంచ్ లు ఉన్నాయని తెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరుతూ ఎవరైనా ఆర్డర్ చేస్తే 10 కిలో మీటర్స్ పరిధి లోపు హోమ్ డెలివరీ చేస్తామని అన్నారు. మరిన్ని వివరాల కోసం గూగుల్ లో గణేష్ ఆయిల్ మిల్ అని టైపు చేస్తే తెలుస్తాయని తెలిపారు. ఫోన్ ద్వారా తెలుసుకోవాలంటే 9030306265, 9502345640 నంబర్లకు డైయల్ చేయాల్సిందిగా కోరారు. ఇక్కడ ఆర్గానిక్ ఫుడ్ ఐటమ్స్ ఎంతో బాగుంటాయని ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, కార్పొరేట్ సంస్థలు తయారు చేసిన ఫుడ్ ఐటమ్స్ ను వదిలేసి ఈ ఆర్గానిక్ ఐటమ్స్ ను అందరు అలవాటు చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని ఒక రెగ్యులర్ కస్టమర్ తన అభిప్రాయాన్ని తెలియజేశారు.

# పంచాయతీ కార్యదర్శుల పని ఒత్తిడి పై ప్రత్యేక కథనం

- పని ఒత్తిడిలో గ్రామ పంచాయితీ కార్యదర్శులు వన్ మ్యాన్‌గా కార్యదర్శుల పనితీరు
- కార్యదర్శులకు తప్పని తిప్పలు అహర్నిశలు శ్రమిస్తున్నా పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం






మనోహరాబాద్ డిసెంబర్ 18( నగర నిజం ప్రతినిధి వెంకట్ రెడ్డి) : పని ఒత్తిడి భారం భరించలేక గ్రామపంచాయతీ కార్యదర్శులు గోస పడుతున్నారు.! ప్రభుత్వ రంగంలోని పని విషయంలో ప్రతి ఉద్యోగికి పరిధి అంటూ ఉంటుంది. కానీ గ్రామపంచాయతీకార్యదర్శులుగా విధులు నిర్వహిస్తున్న వారి పరిస్థితి మాత్రం అందుకు భిన్నంగా ఉంది. ఈ పని చేస్తే సరిపోతుందనికాకుండా... అన్ని పనులు వారే చేయాల్సి వస్తుంది. గ్రామ పంచాయతీ సర్పంచుల పదవీ కాలం ముగిసి దాదాపు పదినెలలు అవుతున్న వెలవెలబోతున్న గ్రామ పంచాయతీలకు కార్యదర్శి రూపంలో పోతున్న వన్నెను పోకుండా గ్రామపంచాయతీ కళ తప్పకుండా తమ వంతు ప్రయత్నంగా అహర్నిశలు పాటు పడుతూనే ఉన్నారు. సర్పంచ్ లేకుండానే గ్రామ పంచాయతీలు ఇంకా పనిచేస్తున్నాయంటే కేవలం గ్రామ పంచాయతీ కార్యదర్శి వన్ మ్యాన్ షోగా మారి సర్పంచ్ లేకున్నా గ్రామ పంచాయతీ కార్యదర్శి అనుకుంటే చేయొచ్చని నిరూపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి.. కలెక్టర్‌వచ్చిన.. ఆర్డీవో వచ్చిన... స్పెషలాఫీసర్ వచ్చిన.. ఏ పై స్థాయి అధికారి వచ్చిన అంత చూసుకునేది సర్దుబాటు చేసేదిప్రస్తుతం కార్యదర్శి మాత్రమేవన్ మ్యాన్ షోగా.. కార్యదర్శిల పనితీరు గ్రామ పంచాయతీ సర్పంచులు ఉంటేకార్యదర్శిలకు పని భారం తగ్గేది. ఎందుకంటే ఏ వార్డులో ఏ సమస్య ఉన్న ఆసమస్య ముందుగా క్షేత్రస్థాయిలో ఉన్న వార్డు మెంబర్ కు అటుపై సర్పంచ్..ఉప సర్పంచ్ సమక్షంలో ప్రత్యమ్నాయ మార్గాలను వారే చూసేవారు. కానీఇప్పుడు వారి లేని తరుణంలో ప్రత్యక్షంగా గ్రామ పంచాయతీ కార్యదర్శిరంగంలోకి దిగి వార్డు వార్డులో గల సమస్యలను తెలుసుకుంటూ సమస్యలను పరిష్కరించే దిశగా తమ వంతు ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా ఏవార్డులోనైనా మురికి కాలువలు.. చెత్త పేరుకుపోయిన, బోర్లు పనిచేయకపోయినా.. చెత్త బండి రాకపోయినా.. ఏ సమస్యకైనా ప్రతి సమస్యను తనదైన శైలిలోపనిచేస్తూ సమస్యను పరిష్కరించడంలో ముందుంటున్నారు. సమస్య వచ్చిందనిఆయా వార్డు వాసులు చెప్పడంతో ఆ సమస్యకు పరిష్కార మార్గం కొద్దిగా ముందో... వెనుకో మాత్రం పరిష్కారం చేస్తున్నారు.

- **గ్రామపంచాయతీ కార్యదర్శికి.. తప్పని తిప్పలు**

కులగణన సర్వేకు వచ్చిన ప్రతి అధికారి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించుకుని రావడం ఆనవాయితీగా ఇప్పటి వరకు కొనసాగింది. అయితే ఇందులో కొసమెరుపు ఏంటంటే సదరు కుల గణనకు వెళ్లే అధికారులు మధ్యాహ్నం కూడా లంచ్ బాక్సులు తెచ్చుకోకపోతే కార్యదర్శి దగ్గర ఉండి వాళ్లకు లంచులు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి నెలకొన్న వైనం.. కార్యదర్శి కూడా ఎక్కడి నుండి తేవాలో ఎలా నెట్టుకురావాలో అడపాదడపా అన్ని కష్టాలు పడి ఒక దారిన పడ్డాము అనుకునేలోపేప్రభుత్వం వారు తీసుకువచ్చిన కులగణన సర్వే నిర్వహించిన సర్టిఫికెట్లు ఆన్లైన్‌ద్వారా ఎంట్రీ చేయించడం అది కూడా కార్యదర్శిలకు ఆ పని అప్పగించడంతోఇంకా వారి పని పెనం మీద రొట్టెలా మారింది. ఇదంతా పూర్తయిందనిఅనుకునే లోపు మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలోపాల్గొంటూ తమ గోసలు చెప్పుకోలేక అనేక అవస్థలు పడుతున్నామని పలువురుకార్యదర్శులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయవంతంగా తల్లిదండ్రులు ,ఉపాధ్యాయుల సమావేశం




నకిరేకల్/నగరనిజం: బుధవారం నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి ఆధ్వర్యంలో ASWO సిహెచ్.వెంకటేశం, SC(B) హాస్టల్ వార్డెన్ యాదగిరి ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ చామల మల్లారెడ్డి మాట్లాడుతూ.... ప్రైవేట్ కళాశాలలకు, పాఠశాలలకు పరిమితమైన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ప్రభుత్వ కళాశాలలో ఏర్పాటు చేయడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు సంబంధాలు బలపడి విద్యార్థుల పట్ల అవగాహన పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాబోయే పరీక్షలలో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని ఆకాంక్షించారు. ASWO వెంకటేశం మాట్లాడుతూ చదువుతోపాటు క్రమశిక్షణ ను అలవర్చుకోవాలని అధ్యాపకులు చెప్పేది శ్రద్ధగా విని క్రమం తప్పకుండా తరగతులకు హాజరవుతూ విద్యార్థులు బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నాణ్యమైన విద్యను ఈ కళాశాల అధ్యాపకులు అందిస్తున్నారని వీళ్ళని ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్క విద్యార్థి ముందుకు పోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు సీనియర్ అధ్యాపకులు మద్దెల శ్రీనివాస్ విజయలక్ష్మి మరియు అధ్యాపకులు అధ్యాపకేతరులు NSS విద్యార్థులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి



గట్టుప్పల (నగరనిజం)ప్రతినిది రమేష్::డిసెంబర్18) కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలని సిపిఎం మండల కమిటీ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు,, వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ రెండు లక్షల రుణమాఫీ చేయకుండా కాలయాపన చేస్తూ మాఫీ చేస్తున్నామనీ ప్రకటనలు తప్ప మరియు గ్యాస్ సబ్సిడీ మరియు మహిళలకు 2500 పించను కొత్త రేషన్ కార్డులు అర్హులైన పేదలందరికీ వృద్యప్త పింఛన్లు అర్హులైన పేదలందరికీ ఇంటి జాగా ఇంటి నిర్మాణానికి పది లక్షల రూపాయలు ఇవ్వాలని బండా శ్రీశైలం ప్రభుత్వన్నీ కోరారు, 19 న తహశీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ,మండల కమిటీ సభ్యులుచాపల మారయ్య, కర్నాటి సుధాకర్, బొట్ట శివ కుమార్, కే నగేష్,కే రాములు, పి శ్రీనివాస్, రావుల నరసింహ, పి యాదగిరి, కే వెంకటేశం, ఏ శ్రీనివాస్, టి కృష్ణ,, వి శ్రీశైలం, ఆర్ వెంక రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ నేతృతంలో

## అన్నదాత ప్రభులు కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ - కీర్తన దంపతులు



కొయ్యలగూడెం/నగరనిజం: శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా (38వ) బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్ - కీర్తన దంపతులచే అన్న ప్రసాద వితరణ కార్యక్రమం వారి కుటుంబ సభ్యులచే నిర్వహించడం జరుగింది. ఈ కార్యక్రమము లో ట్రస్ట్ ఛైర్మన్ మాచర్ల కృష్ణ , ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి రవ్వ సంతోష్ కుమార్, వైస్ చైర్మన్ జంగం సురేష్ రెడ్డి, కో ఆర్డినేటర్ వర్కాల శ్రవణ్ కుమార్ మరియు ట్రస్ట్ డైరెక్టర్స్,డాకోజి శశి, ఆకిటి నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, ఉదయ్ కిరణ్ పంతులు,కిశోర్, ప్రవీణ్ ఓరుగంటి నరేందర్,మండల యూత్ కాంగ్రెస్ కార్యదర్శి ఏలే మురళి కృష్ణ, మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు యెర్రగుంట వెంకటేష్, కన్వీనర్ మాచర్ల సంతోష్ కుమార్, మరగొని అశోక్ మరియు సన్నిధానం స్వాములు, వివిధ గ్రామ ప్రజల భక్తులు పాల్గొని విజయవంతం చేశారు.

# అదానీ ,మణిపూర్ అంశాలపై చలో రాజ్‌భవన్ ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి



**హైదరాబాద్ / నగరనిజం :** అదానీ వ్యవహారంపై మణిపూర్ అంశాలపై కేంద్రం స్పందించాలంటూ ఏఐసీసీ ఇచ్చిన పిలుపుమేరకు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున హైదరాబాద్ నెక్లెస్ రోడ్ లోని స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహం నుండి నిర్వహించిన చలో రాజ్ భవన్ ర్యాలీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు బట్టి విక్రమార్క మరియు మంత్రులు ఎమ్మెల్యేలు,ఎంఎల్సీలులతో పాటు పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు ఘనంగా పుట్టినరోజు వేడుకలు




**హైదరాబాద్ / నగరనిజం :** వినియోగదారుల హక్కుల సంస్థ రాష్ట్ర అధ్యక్షులు రామగిరి హరిబాబు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. వినియోగదారుల హక్కుల సంస్థ సంస్థ కమిటీ సభ్యులు, బంధువులు, స్నేహితులు హాజరై శాలువా కప్పి కేక్ కట్ చేసి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ... రామగిరి హరిబాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరిన్ని జన్మదిన వేడుకలు మా మధ్యలో జరుపుకోవాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు తాండ్ర రమేష్, గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి దుబ్బసి దేవానంద్ (దేవా), వినియోగాల కుల సంస్థ రాష్ట్ర కమిటీ ,గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.




Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
**RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE**